ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
గురువారం 18-9-2025 పేజీలు : 12



ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గన్‌పార్క్‌లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి

## తెలంగాణ విద్యా విధానం
# దేశానికి దిక్సూచి
### ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

16లో...

- భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడలు మేళవింపుతో ఉండాలి...
- విజన్ డాక్యుమెంట్ 2047లో విద్యా విధానానికి ప్రత్యేక అధ్యాయం..
- విద్యా రంగం సమూల ప్రక్షాళనే మా ధ్యేయం
- సిలబస్, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరం..
- తెలంగాణ విద్యా విధానంపై సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- తమ అభిప్రాయాలు... అనుభవాలను వెల్లడించిన విద్యావేత్తలు...



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (విజన్ ఆంధ్ర) : క్షేత్ర స్థాయి పరిస్థితులు, అధ్యయనం, భవిష్యత్ అవసరాలకు తగినట్లు రూపొందించే తెలంగాణ విద్యా విధానం భారతదేశ విద్యా విధానానికి దిక్సూచిలా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారి దగ్గర జ్ఞానం లేదని... జ్ఞానం ఉన్న చోట భాష లేదని.. రెండు ఉన్న చోట నైపుణ్యాలు లేవని.. కానీ ఈ మూడింటి కలబోతగా విద్య ఉండాలని సీఎం పేర్కొన్నారు.

## తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సభ్యులు. సీఎంతో భేటి



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (విజన్ ఆంధ్ర) : జూబ్లీ హిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటి అయిన తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సభ్యులు. హాజరైన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, తెలుగు సినీ పరిశ్రమ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ వల్లభనేని, ప్రధాన కార్యదర్శి అమ్మిరాజు కానుమిల్లి, వివిధ సినీ సంఘాల ప్రతినిధులు.

సమావేశంలో సిఎం మాట్లాడుతూ, హైదరాబాద్ ను హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్న.. ప్రభుత్వం నుంచి సినిమా కార్మికులకు ఏమీ కావాలో చర్చించుకుని చెప్పండి.. సినిమా కార్మికులను విస్మరించవద్దని నిర్మాతలకు చెప్పాను.. సినిమా కార్మికులలో నైపుణ్యాల

8లో...

## అదిలాబాద్ పత్తి రైతులను నిండా ముంచుతున్న కేంద్ర సర్కారు

విదేశీ పత్తి దిగుమతిని నిలిపివేయాలి
పిడిపిఎస్ విధానాన్ని ఆదిలాబాద్ లో అమలు చేయవద్దు
అమెరికా మక్కల దిగుమతిని కూడా నిలిపివేయాలి
- బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి

7లో...

## ఘనగా జహీరాబాద్‌లో ప్రధాని జన్మదిన వేడుక



- మెగా రక్తదాన శిబిరం
- పాల్గొన్న మాజీ ఎంపీ బీబీ పాటిల్

14లో...

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



జిల్లా పోలీసులకు, ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.

1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుండి విడుదలైన ఒక్కప్పటి హైదరాబాద్ రాష్ట్రం.

ఎస్పీ క్యాంపు ఆఫీస్, పోలీసు ముఖ్య కార్యాలయం నందు జాతీయ పతాకాన్నీ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ.

7లో...

### తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట
## వారసులు కమ్యూనిస్టులే

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు క కమ్యూనిస్టులే

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలి

4లో...

## చిత్తూరును అందంగా తీర్చిదిద్దుదాం..

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- చిత్తూరులో ఘనంగా స్వచ్ఛతాహీ సేవ ర్యాలీ

చిత్తూరు, సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ) : చిత్తూరు నగర ప్రజలు, యువత, నాయకులు అంతా కలిసి చిత్తూరును అందంగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు.

7లో...

## ప్రొఫెనో ఫోజ్ 50% మందు కొనుగోలు చేయరాదు

### జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్

గద్వాల సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : ఉప వ్యవసాయ సంచాలకులు, పెస్టిసైడ్ టెస్టింగ్ ల్యాబ్, రాజేంద్రనగర్, హైదరాబాద్ వారి నివేదిక ప్రకారం ప్రొఫెనో ఫోజ్ 50% ఈ సి (బ్యాచ్ నం. ఎస్ ఎచ్ బి కే %వా%2), కంపెనీ పేరు హెరాన్బా ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనే పురుగుమందు ఈసి విత్ యాక్టివ్ ఇంగ్రిడియంట్స్ 32.55% గా తప్పుగా బ్రాండ్ చేయబడినదిగా నిరూపితమైంది. అందువల్ల రైతులు పైన పేర్కొన్న బ్యాచ్ నంబర్‌కు చెందిన పురుగు మందును కొనుగోలు చేయకుండా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.



# అన్నదాతకు అండగా నిలుస్తున్న ముల్కనూర్ సొసైటీ

## –రేపు 69వ వార్షిక మహాసభ

విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 17 భీమదేవరపల్లి : మెట్టప్రాంతం కరువు నేలలో సాగునీరు, తాగునీరు లేక రైతన్నలు కష్టాల్లో అల్లాడిన రోజులు ఉన్నాయి. వర్షాభావం వల్ల పంటలు పండక రైతులు వలసలు వెళ్లిన పరిస్థితులు ఏర్పడ్డాయి. బావులు, భూములు ఎండిపోవడంతో బీళ్లు పెరిగిన ఆ కఠిన కాలంలో మండలం లోని ముల్కనూర్ లో రైతుల కోసం సహకారోద్యమం పుట్టుకొచ్చింది. 1956లో దివంగత కాశీ విశ్వనాథరెడ్డి రైతులతో కలిసి 'ముల్కనూరు సహకార గ్రామీణ బ్యాంకు'ను స్థాపించారు. 373 మందితో, ఒక్క ఉద్యోగితో, రూ. 100 వాటా ధనంతో ప్రారంభమైన ఈ సంస్థ నేడు 7,641 మంది సభ్యులతో, 132 మంది ఉద్యోగులతో, రూ. 40 కోట్ల స్థిరాస్తులతో లాభాల బాటన పయనిస్తోంది. గతంలో ఈ బ్యాంకుకు దేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఉపాధ్యక్షుడిగా పనిచేసిన విషయం విశేషం.



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఈ సంస్థ ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘంగా మారింది. ప్రతి ఏడాది రైతుల కోసం కొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంలో సంఘం అధ్యక్షుడు అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ముందుంటున్నారు. సీనియర్ సభ్యులకు పెన్షన్ సౌకర్యం కల్పించడం, గృహ, విద్య, వైద్య రుణాలు అందించడం వంటి పథకాల ద్వారా రైతన్నలకు అండగా నిలుస్తోంది. రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతూ, సహకారోద్యమానికి ఆదర్శంగా నిలుస్తున్న ముల్కనూరు సొసైటీ 69వ వార్షిక మహాసభ శుక్రవారం సంఘం పారబైల్డ్ రైస్ మిల్లు ఆవరణంలో ఘనంగా జరగనుంది.



# స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి

గాదిగూడ, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర):మహిళలు పిల్లల కోసం అతి పెద్ద ఆరోగ్య కార్యక్రమంలో ఇది ఒకటి అని డాక్టర్ సంజీవ్ కుమార్ అన్నారు. బుధవారం గాదిగూడ మండల కేంద్రంలోని ఝరి ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా క్యాంప్ స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేత్ర,దంత,చెవి, ముక్కు, గొంతు,ప్రసూతి,మానసిక ఆరోగ్య, బీపీ,షుగర్, క్యాన్సర్,టీబీ,రక్తహీనత వంటి వైద్య పరీక్షలపై అవగాహన కల్పించమన్నారు. గర్భిణీలు,బాలింతలు చిన్నారులకు ప్రత్యేకించి పరీక్షల ద్వారా రోగ నిర్ధారణ చేసి అవసరమైన మందులను ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఉంటుందని ప్రజలందరూ ఈ ఉచిత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సురేష్ కుమార్,సూపర్వైజర్ సంజయ్ ఆడే,హెల్త్ ఎడ్యుకేటర్ రవీందర్ రాథోడ్, ఎంఎల్ హెచ్ పిలు,ఎన్ఎంలు సురేఖ, శ్రీదేవి, సులోచన, జంగుబాయి, సోని, ఆసుపత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి




గాదిగూడ, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర):మహిళలు పిల్లల కోసం అతి పెద్ద ఆరోగ్య కార్యక్రమంలో ఇది ఒకటి అని డాక్టర్ సంజీవ్ కుమార్ అన్నారు. బుధవారం గాదిగూడ మండల కేంద్రంలోని ఝరి ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా క్యాంప్ స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేత్ర,దంత,చెవి, ముక్కు, గొంతు,ప్రసూతి,మానసిక ఆరోగ్య, బీపీ,షుగర్, క్యాన్సర్,టీబీ,రక్తహీనత వంటి వైద్య పరీక్షలపై అవగాహన కల్పించమన్నారు. గర్భిణీలు,బాలింతలు చిన్నారులకు ప్రత్యేకించి పరీక్షల ద్వారా రోగ నిర్ధారణ చేసి అవసరమైన మందులను ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఉంటుందని ప్రజలందరూ ఈ ఉచిత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సురేష్ కుమార్,సూపర్వైజర్ సంజయ్ ఆడే,హెల్త్ ఎడ్యుకేటర్ రవీందర్ రాథోడ్, ఎంఎల్ హెచ్ పిలు,ఎన్ఎంలు సురేఖ, శ్రీదేవి, సులోచన, జంగుబాయి, సోని, ఆసుపత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఉల్లాస భరితంగా జరిగిన బ్రహ్మంగారి జయంతి ఉత్సవాలు

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) సెప్టెంబర్ 17:- నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గం లో కేంద్రంలో ఉన్న అతి పురాతన బ్రహ్మంగారి ఆలయంలో జయంతి ఉత్సవాలు బుధవారం రోజు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి భక్తులతో పాటు విశ్వబ్రాహ్మణులు బ్రహ్మంగారి విగ్రహానికి పూజలు చేసి ఉ



త్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం సంఘ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

కోదాడ, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం (బాబు) పాల్గొని తెలంగాణ ఆవిర్భావం గురించి మాట్లాడుతూ ప్రజా పాలన తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ఒక కార్యక్రమం. ప్రజా పాలన అంటే ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వ సేవలను అందించడం. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం, దీని ద్వారా ప్రజలు ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకోవచ్చు అని అన్నారు. ప్రజా పాలన అనేది తెలంగాణలో భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన ఒక పథకం.

ప్రజల వద్దకే ప్రభుత్వం: ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి వారి అవసరాలను తెలుసుకుని, ప్రభుత్వ సేవలు అందించేలా రూపొందించబడిందని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు ఫారాలను సమర్పించవచ్చు. ఈ ఫారాల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి, అర్హులైన వారికి సేవలను అందిస్తారు. 2023



డిసెంబర్ 28న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ రమాదేవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు పెండం వెంకటేశ్వర్లు గంధం యాదగిరి, ఖాజా గౌడ్, షాబుద్దీన్, చిప్పిరిశెట్టి రాజు, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ కర్రి సుబ్బారావు, పాశం శ్రీను, యేసయ్య, బాగ్దాద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం

## = వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ.

పెద్దపెల్లి సెప్టెంబర్-17(విజన్ ఆంధ్ర) : పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ముందు జాగ్రత్తగా వైద్య సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది.

ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, టి.వి.వి.పీ ఆసుపత్రుల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సంయుక్తంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ, హెపటైటిస్ బి వ్యాధి ప్రధానంగా రక్తం, శరీర ద్రవాల ద్వారా వ్యాపిస్తుందని, రోగులకు వైద్యం అందించే సమయంలో వైద్య సిబ్బందికి ఈ వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అందువల్ల వైద్య సిబ్బంది రక్షణార్థం ఈ నిరోధక టీకా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఆమె మాట్లాడుతూ, టీకా మూడు దశల్లో పూర్తి అవుతుందని, మొదట జీరో డోస్ తీసుకున్న అనంతరం ఒక నెల తర్వాత రెండవ



డోస్, ఆరు నెలల తర్వాత మూడవ డోస్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. కిరణ్, ఆర్. ఎం.ఓ. డాక్టర్ విజయ, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున మరియు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా బీర్లను కలిసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్

## జర్నలిస్టుల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తా - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

జనగామ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ను తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షుడు భూష రమేష్ యాదవ్,ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం ఇచ్చి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు కలసి బీర్ల ఐలయ్యకు, యూనియన్ జర్నలిస్టుల సమస్యలు తమ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి ఎటువంటి సమస్యలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని అన్నారు,ఈ కార్యక్రమంలో టీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్, కోశాధికారి నవీన్ చారి, కార్యదర్శులు, అప్రోజు, సాంబయ్య చారి, నూనె ముంతల పరశు రాములు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## నర్సాపూర్‌లో తెలంగాణ విమోచన జండా ఆవిష్కరణ వేడుకలు

### – జిల్లా బీజేపీ అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్



నర్సాపూర్ 17సెప్టెంబర్ (విజన్ఆంధ్ర)నియోజకవర్గం లోని నర్సాపూర్ పట్టణంలోని జెండా విష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెత్తందార్ల తెలంగాణ... ప్రజల తెలంగాణగా పురుడు పోసుకున్న దినం ఎన్నో ఉద్యమాల ఊపిరిలకు ఘన నివాళి సమర్పించిన స్వాతంత్ర్య దినం

సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా మెదక్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు సుభాష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు సి హ్ శ్రీనివాస్ ఈర్ల రంజిత్ రెడ్డి ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్ జిల్లా కార్యదర్శులు కల్కి నాగరాజ్ బాదే బాలరాజు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శులు %మీచీ% రెడ్డి విజయ్ కుమార్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సతీష్ గారు జిల్లా నాయకులు సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ లోకేష్ ఆకుల ప్రభాకర్ శివ మండల అధ్యక్షులు నాయిని ప్రసాద్ వీణ సంతోష్ చారి రాజు, జిల్లా నాయకులు మండల పదాధికారులు వివిధ మోర్చాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్థాయి మరిచి విమర్శలు తగదు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్

రేగొండ సెప్టెంబరు 17: (విజన్ ఆంధ్ర) అభివృద్ధి పై బీఆర్ఎస్ కార్యకర్తలు అడిగే ప్రశ్నలకు దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు హింగే మహేందర్ సవాల్ చేశారు. మండల కేంద్రంలో బుదవారం బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హింగె మహేందర్ మాట్లాడుతూ చెంచిపల్లికి గ్రామానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి కోటి 66లక్షల ST SDF నిధులు తీసుకొస్తే ఇప్పుడు ఎమ్మెల్యే సత్యనారాయణరావు మళ్ళీ శంకుస్థాపన చేశారు. ఒకరు తెచ్చిన నిధులకు మళ్ళీ ఎలా శంకుస్థాపన చేస్తారని బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రశ్నిస్తే రమణారెడ్డి పై అవకులు చెవాకులు పేలుతున్నారని అన్నారు. ఒకే పనికి రెండు శిలాఫలకాలు ఏర్పాటు చేయడం విడ్డూరమని అన్నారు. జిల్లా కేంద్రంలో ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ , కోటంచ గుడి కోసం 4ఎకరాలు కొనుగోలు చేసింది, ఫంక్షన్ హాల్ , 5గెస్ట్ హౌస్ లు నిర్మించింది రమణారెడ్డి హయాంలోనే అని అన్నారు. రమణారెడ్డి నీ విమర్శిస్తే నే కాంగ్రెస్ నాయకుల పదవులు ఉంటాయని అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. మరొక్కసారి ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, మాజీ కోఠంచ చైర్మన్ కరుణాకర్ రెడ్డి,జిల్లా నాయకులు రూపిరెడ్డి చంద్రా రెడ్డి, కేటీఆర్ సేన మండల అధ్యక్షులు అనుశ్ రెడ్డి, నాయకులు బాణోతు వినోద్, రావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు



## వైభవంగా యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం..

### =జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కొత్వాల్ సాహెబ్.



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్-17, ( విజన్ ఆంధ్ర) జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కొత్వాల్ సాహెబ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు డి.వేణు, జె.అరుణశ్రీలు పాల్గొన్నారు.

విశ్వకర్మ చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు, చైర్మన్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విరాట్ విశ్వకర్మ దైవరూపమని, ఆయా ఉత్సవాలను ఆధ్యాత్మికత, భక్తిశ్రద్ధలతో, అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ జరుపుతున్నామని ఆయన వివరించారు.

దేశంలో పూర్వకాలంలో విరాట్ విశ్వకర్మ వంటి మహనీయులు దైవసమానులుగా అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అలాంటి చరిత్రను భవిష్యత్తు తరాలు తెలుసుకోవడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయి అని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘ నాయకులు అధికారికంగా ఉత్సవాలను నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రజాపాలన దినోత్సవం వేడుకల సందర్భంగా - మార్కెట్ కమిటీ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ

తుంగతుర్తి, సెప్టెంబర్ 17( విజన్ ఆంధ్ర ) తెలంగాణ ఆవిర్భావం తర్వాత ప్రజల భాగస్వామ్యం, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గుర్తుచేసే ప్రజాపాలన దినోత్సవం వేడుకలు తుంగతుర్తి మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మార్కెట్ కమిటీ ఆవరణలో కూడా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.



మార్కెట్ కమిటీ ఆవరణలో జెండా ఆవిష్కరణ

తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన అంటే ప్రజల భాగస్వామ్యం, రైతుల అభివృద్ధి అని ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. మార్కెట్లలో సదుపాయాలు మెరుగుపరచడం, పంటలకు న్యాయమైన ధరలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు

ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న (బిన్), పిఏసిఎస్ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మార్కెట్ కార్యదర్శి సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, ట్రేడర్స్, మార్కెట్ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి కలెక్టరేట్‌లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు...

### =పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన..

### =ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు.



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్-17(విజన్ ఆంధ్ర) పెద్దపల్లి కలెక్టరేట్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..

పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, తక్కువ ధరలో గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు.

జిల్లాలో 12,168 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి కోటి 10 లక్షల రూపాయల మంజూరు, రామగుండం ఎత్తిపోతల పథకం వేగవంతం వంటి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నిర్మాణానికి 160 కోట్లు, పట్టణాభివృద్ధి పనులకు 173 కోట్లు కేటాయించామని తెలిపారు. అదనంగా, పెద్దపల్లి, మంథని ప్రాంతాల్లో కొత్త ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు. అంతేకాకుండా, రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజ 10 లక్షలకు పెంపు, బీసీలకు 42% రిజర్వేషన్లతో సామాజిక తెలంగాణ సాధన దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## వర్గల్ క్షేత్రానికి... ఈ నెల 22న ఎమ్మెల్సీ కవిత రాక

గజ్వేల్ నియోజకవర్గం, 17 సెప్టెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) :సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్ర మహోత్సవాల ఆహ్వాన పత్రికను బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అందజేశారు. ఈ మేరకు ఆమె ఈనెల 22వ తేదీన జరగనున్న అంకురార్పణ మహోత్సవానికి హాజరు కానున్నారు. మొదటగా శ్రీ విద్యా సరస్వతి క్షేత్రంలో కవిత ప్రత్యేక పూజలు నిర్వహించి కంకణ ధారణ కార్యక్రమంలో పాల్గొననున్నారు.



# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం



గజ్వేల్, 17 సెప్టెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామిక వ్యవస్థ లో జరిగిన తెలంగాణ సమాజ పరిణామ క్రమం ఈ సెప్టెంబర్ 17, నేటికి 78 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గజ్వేల్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా కార్యక్రమంలో భాగంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మరియు బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి జాతీయ జెండా వందన సమర్పణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు ఒక ప్రత్యేకమైన రోజు అని చరిత్రలో ఒక సుధీనం అన్నారు. నాడు దేశానికి 1947 ఆగస్టు 15 లో స్వాతంత్రం సిద్ధిస్తే, మన తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 17 రోజు భారతదేశంలో విలీనం అయిందని దానికి గుర్తుగా నేడు తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు. అనేక వీరోచిత పోరాటాల ఫలితంగా తెలంగాణ లోని హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందని వారు ఇచ్చిన పోరాటాల కృషి ఆధారంగా నేడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మళ్ళీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భావం జరిగిందని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణా ప్రతీక అని యావత్ భారతదేశానికి చాటి చెప్పేందుకే జాతీయ సమైక్యతా దినోత్సవం జరుపుకుంటున్నామని అని తెలిపారు. నాడు ముఖ్యమంత్రి కేసీఆర్ గత పదేండ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో భారత దేశానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిచారన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సహాయం ఒక ప్రత్యేక విధానంగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాయని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రజల నైతిక అభివృద్ధి ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ పాలన సాగిందన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల ద్వారా ప్రజలు నైరాశ్యంలో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అటకెక్కయాని తెలిపారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రం నేడు మళ్లీ వెనుకకు నెట్టేయబడుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని ఈ ప్రభుత్వాన్ని రైతాంగ పోరాటం మరియు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఇచ్చిన ఉద్యమ స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడేం కృష్ణ రెడ్డి, మాజీ జడ్పిటిసి పంగ మల్లేశం, ఆకుల దేవేందర్, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, గోపాల్ రెడ్డి, దుర్గాప్రసాద్, కనకయ్య, చందు, బాలమని, మల్లేశం, నేతలు రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, బీరప్ప, ఉమర్, హనుమంత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నిజామోద్దీన్, వెంకటేష్, శ్రీనివాస్, అసిఫ్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆర్డిఓ డిఎస్. వెంకన్న, ఏసిపి భీమ్ శర్మ, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జయశ్రీ, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ డి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# గంభీరావుపేట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలోని విద్యార్థినులు అగ్రికల్చర్ ఇండస్ట్రియల్ సందర్శన



గంభీరావుపేట సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలోని ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థినులు అగ్రికల్చర్ ఇండస్ట్రియల్ సందర్శన లో భాగంగా బుధవారం జిల్లెళ్ళ గ్రామం లోని అగ్రికల్చర్ కాలేజీ నీ సందర్శించడం జరిగింది. ఈ సందర్శన లో భాగంగా జిల్లెళ్ళ అగ్రికల్చర్ కాలేజీకి సంబంధించిన సిబ్బంది విద్యార్థినులకు హార్టికల్చర్ క్రాప్స్, మష్రూమ్ ప్రొడక్షన్ గురించి మరియు సాయిల్ టెస్టింగ్ మరియు సేంద్రీయ ఎరువుల ఉత్పత్తి మరియు వాడకం గురించి పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెండర్ %d% ఈక్విటీ కోఆర్డినేటర్ పద్మజ, సఖి కోఆర్డినేటర్ రోజా, స్పెషల్ ఆఫీసర్ వసంత, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు

## - గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్

గజ్వేల్, 17 సెప్టెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కోటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాల్లో గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గజ్వేల్ పట్టణంలో మార్కెట్, ఓల్డ్ మార్కెట్, పాన్ షాప్, టీ కొట్లు, కిరాణా షాప్స్, తదితర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపుల్లో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం అందించాలని సూచించారు. డాగ్ స్క్వాడ్ సిబ్బంది అజయ్ కుమార్, రమేష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే



**తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలి**

**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు క కమ్యూనిస్టులే**

**తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలి**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు క కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలి రేగొండ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర). తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల సమితి ఆధ్వర్యంలో రూపిరెడ్డి పల్లె గ్రామంలో పంచగిరి చాందయ్య స్థూపం వద్ద పెంట రవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు గుంటి చంద్రమౌళి స్థూపానికి పూలమాలతో నివాళు లర్పించారు తదనంతరం సిపిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శి పైల్ల శాంతి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన వీరోచిత పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ మాత్రం నైజాం నవాబ్ కబంద హస్తాల్లో ఉన్నటువంటి పరిస్థితి దాంతోపాటు నైజాం నవాబు తెలంగాణ ప్రాంతంలో రోజురోజుకు అరాచకాలకు అడ్డుకట్ట లేకుంటే పోయింది వారి సామంత రాజులు గ్రామాలలో విచక్షణ రహితంగా దాడులు చేయడం రైతుల వద్ద పన్నులు వసూలు చేయడం తెలంగాణ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. నైజాం నవాబు నుండి ఈ దేశ స్వతంత్రంలో తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేయాలని కమ్యూనిస్టు నాయకులు రవి నారాయణ రెడ్డి బద్దం ఎల్లారెడ్డి మగుదుం మోయుద్దీన్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునివ్వడం జరిగింది ఆ పోరాటంలో భాగంగా లక్షలాదిమంది ప్రజలు నాయకులు నైజాం నవాబు ఆస్థానాల మీద దాడులు చేయడం జరిగింది తెలంగాణ ప్రాంతంలో పదివేల గ్రామాలను నైజాం పాలన నుండి విముక్తి చేయడం జరిగింది ఈ పోరాటంలో కమ్యూనిస్టులు 4000 మంది ప్రాణాలర్పించడం జరిగింది ఈ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు ఉధృతంగా పోరాటం చేసిన పరిస్థితి కానీ ఈరోజు రాజకీయ లబ్ధి కోసం సాయుధ పోరాటానికి సంబంధం లేని బిజెపి ఆర్ఎస్ఎస్ చరిత్రను వక్రీకరిస్తున్నాయి కాబట్టి కమ్యూనిస్టులుగా మనం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకుపోవాలి మరియు ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో ప్రచురించాలి ప్రభుత్వాలు రాబోయే తరాలకు ఈ చరిత్ర ను తెలియజేయాలి ఒకపక్క కేంద్ర బిజెపి ప్రభుత్వం నక్సలైట్లు లేకుండా చేస్తామని నక్సలైట్లను అనేక ఇబ్బందులు పెట్టి చంపుతున్నారు అసలు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆదివాస గిరిజనుల హక్కులను వారి అడవి సంపదను బడా కార్పొరేట్ శక్తులకు అదానీ అంబానీలకు అప్పచెప్పాలని వ్యయంతో జరుగుతున్న మారణకాండ ఇది కాబట్టి నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి రావాలని ఈ తరుణంలో ఎర్ర జెండా బిడ్డలైన అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఏకమై బడుగు బలహీన వర్గాల పక్షాన ఆదివాస గిరిజన పక్షాన కలిసి ఒకే పార్టీకి ఉద్భవించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు రాజేందర్ బొట్ల చంద్రమౌళి నాగేల్లి బిక్షపతి చక్రపా ఆగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

## మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దేవులపల్లి జనార్ధన చారి ఆధ్వర్యంలో.



నేరేడుచర్ల సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర : నేరేడుచర్ల మండల పట్టణ పరిధిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా విశ్వకర్మ జయంతి నిర్వహించారు అనంతరం విశ్వకర్మ జెండాను నేరేడుచర్ల మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దేవులపల్లి జనార్ధన చారి ఆవిష్కరించారు . వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. పట్టణంలోని బ్రహ్మంగారి దేవాలయంలో పూజా కార్యక్రమం బ్రహ్మంగారి యజ్ఞం, నిర్వహించారు ఈ కార్యక్రమంలో నెమోజు శ్రీరామ దంపతులు పూజా కార్యక్రమం విశ్వబ్రాహ్మణ సంఘం పండితుడు పుల్లాచారి నిర్వహించారు. నేరేడుచర్ల మండల, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి జరుపుకున్నారు విశ్వబ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వజ్రాల లింగాచారి కోశాధికారి మదూ రి కృష్ణయ్య ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ మాజీ అధ్యక్షులు దేవులపల్లి శంకరాచారి మాజీ సర్పంచ్ ఆకార వెంకటేశ్వర్లు, ఉద్దోజు పోతులురాచారి, తునికి పాటి జగన్నాథ చారి, తంగేళ్లపల్లి మట్టాచారి ఉద్దోజ శ్రీనివాస్ చారి, సురోజు వెంకటేశ్వర్లు,లంకలపల్లి శంకరాచారి ,శిలో జు సురేంద్ర చారి, పాలోజు పవన్, రామాచారి, సురోజు రామాచారి, కటిక వెంకన్న, మదూరి సతీష్, ఉరిమిల్ల రామ్మూర్తి, శిలోజు నాగాచారి, శిరసనగండ్ల సతీష్ సతీష్, శ్రీ పాదపు శ్రీనివాస్ చారి, నాగచారి, వెంకటాచారి, నాగరాజు, సతీష్ ,శ్రీనివాస్ చారి కన్నె కంటి మహేష్, , విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు, విశ్వబ్రాహ్మణ సోదరులు, కార్పెంటర్ యూనియన్ సంఘం నాయకులు, స్వర్ణకార సంఘం నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం మహిళలు, విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.

# దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

## అచ్చంపేటలో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బిజెపి పార్టీ జెండాలను తోరణాలు



అచ్చంపేట సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) అచ్చంపేట పట్టణంలో లింగాల చౌరస్తా యందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిజెపి పార్టీ జెండాలను" తోరణాలను కట్టడం నిరసిస్తూ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మతతత్వ పార్టీ బిజెపి జెండాలను అంబేద్కర్ విగ్రహం చుట్టూ కట్టడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు జెండాలను కట్టి అంబేద్కర్ కు అవమానపరచడం జరిగింది అన్నారు బిజెపి పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహం చుట్టూ భారీ తోరణాలు జెండాలు కట్టి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమాన పరచడం జరిగిందన్నారు ఇది ఎంతవరకు సమంజసం అని దళిత సంఘాల నాయకులు ప్రశ్నించారు బిజెపి జెండాలను తోరణాలను వెంటనే తొలగించాలని స్థానిక మునిసిపల్ అధికారులను పోలీసులను పోలీసులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# తుంగతుర్తి ఏరియా హాస్పిటల్‌లో జాతీయ వైద్య ఆరోగ్య శిబిరాలు



తుంగతుర్తి, సెప్టెంబర్ 17( విజన్ ఆంధ్ర ) దేశవ్యాప్తంగా వైద్య ఆరోగ్య క్యాంపులు, 8వ జాతీయ పోషణ మాసం (సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు) కార్యక్రమాలు తుంగతుర్తి ఏరియా హాస్పిటల్‌లో ఈరోజు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతిరోజు తుంగతుర్తి ఏరియా హాస్పిటల్‌కు వచ్చే రోగులకు ఆయా వ్యాధులకు అనుగుణంగా స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలి అని సూచించారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా అన్ని విభాగాల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది సమన్వయంతో సేవలు అందిస్తారన్నారు. పోషణ మాసంలో ముఖ్యంగా మహిళలు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, డాక్టర్ మణిదీప్, డాక్టర్ వీణ, నర్సింగ్ సూపరిండెంట్ అరుణ, హెడ్ నర్స్ సువర్ణతో పాటు నర్సింగ్ ఆఫీసర్లు, పారా మెడికల్ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు

# ప్రపంచ సృష్టి కర్త విశ్వకర్మ



గజ్వేల్, 17 సెప్టెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు కొక్కొండ శ్రీనివాసచారీ, ఉపాధ్యక్షులు గడియారం స్వామీ, ప్రధాన కార్యదర్శి అరుణోజు లక్ష్మి నరసింహ చారి, కోశాధికారి గడియారం నాగరాజు చారి, ప్రచార కార్యదర్శి అరుణోజు శ్రీనివాస చారి మరియు కమిటీ సభ్యులు ధర్మయ్య, వెంకటేష్ చారి, విట్టాల చారి మరియు ఇతరుల ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్.సీ. సంతోష్ మాట్లాడుతూ కమిటీ సభ్యులకు మరియు విశ్వకర్మ అంశతో ప్రపంచ అభివృద్ధిలో భాగస్వామి అయిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయ పూర్వక విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



నేరేడుచర్ల సెప్టెంబరు 17 విజన్ ఆంధ్ర : నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ మండల అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి, చింతకుంట రాజేష్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం వచ్చిన సంవత్సరం తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఆర్మీ ని పంపి అప్పటి నవాబు జిన్న సైన్యాన్ని ఓడించి తెలంగాణ ను సెప్టెంబర్ 17 న భారతదేశంలో విలీనం చేయడం జరిగినది. రజాకారుల పాలనలో తెలంగాణకు స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది వీరులు పోరాడి అమరులైనారు వారందరికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్లు సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, పార్తనబోయిన విజయ్ కుమార్ యాదవ్, ఆకుల జగతయ్య, కొప్పుల రాంరెడ్డి, పల్లెపంగ వీరబాబు, పుల్లెంల సతీష్, ఉరిమిళ్ళ రామ్మూర్తి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాలం నాగయ్య, ఉప్పెల్లి ప్రవీణ్, బైరెడ్డి బక్కి రెడ్డి, శంకర్ రెడ్డి, చెంచల కిరణ్, కరుణాకర్, నందిపాటి హిందూజా, బుస్స విమల, గూడూరు చంద్రయ్య, గంధం శావయ్య, చెరుకు రాము, ఎడ్ల నాగమణి, ఏచూరి కృష్ణవేణి, ఆఫీస్ ఇంచార్జ్ దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా ...శక్తివంతమైన కుటుంబం...

నేరేడుచర్ల సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమంలో (సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ) భాగంగా మహిళల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి అవసరమైన ప్రత్యేక వైద్య నిపుణుల చేత వైద్య పరీక్షలు చేపించుట మహిళా ఆరోగ్యాన్ని కాపాడటం కొరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు ..ఈ కార్యక్రమంలో భాగంగా నేరెడుచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 18/09/20250 నాడు డాక్టర్ సాయి గణేష్ రంజిత్ చిన్న పిల్లల ప్రత్యేక నిపుణులు,23/9/ 2025 నాడు డాక్టర్ సౌమ్య స్త్రీ వైద్య నిపుణులు 26/9 /2025న డాక్టర్ అయేషా ఫాతిమా చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు, 1/10/2025 నాడు డా. తేజ స్వరూప చర్మ వైద్యు నిపుణులు వస్తున్నారు కావున అందరూ ఈ అవకాశాన్ని పట్టణంలోని ప్రజలందరూ సద్వినియోగించుకొవాలని నేరేడుచర్ల మండల వైద్యాధికారి ఉన్న నాగిని తెలిపారు

# ప్రజాపాలన దినోత్సవం - కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలనే సంకల్పంతో బుధవారం గాజులరావూరం జంట సర్కిల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించి సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించడమే ప్రజాపాలన దినోత్సవం లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే ప్రతి అధికారికి ప్రాధాన్య కర్తవ్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంట సర్కిల్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో కృషి చేయాలని అధికారులు ఆకాంక్షించారు. ప్రజల అవసరాలకు తక్షణమే స్పందించి పరిపాలనలో సమర్థతను పెంపొందించడమే ప్రజాపాలన దినోత్సవం ఉద్దేశమని ఈ సందర్భంగా అధికారులు పునరుద్ఘాటించారు.

# కులవృత్తి గొప్పతనాన్ని, వైభవాన్ని పెంపొందించడమే విశ్వకర్మ జయంతి ఉద్దేశ్యం



## విశ్వకర్మ జయంతి వేడుకలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు

కడప,సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) కులవృత్తి గొప్పదనాన్ని, వైభవాన్ని, ప్రభావాన్ని, జీవనాధారాన్ని పెంపొందించడమే సాంకేతికతకు మూలపురుషుడైన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు తోపాటు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డా. శ్రీనివాసా చారి, ఎస్టీసి వెంకటపతి, ఎస్సి కార్పొరేషన్ ఈడీ, డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, బీసీ వెల్ఫేర్ అధికారి అంజల పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ. ప్రపంచ తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా ప్రవచనకారులు దేవశిల్పి విశ్వకర్మను ప్రస్తావించడం. సమంజసమైనదన్నారు. పురాణ సాహిత్యంలో దేవతల శిల్పాచార్యుడు అష్టవసువులలోని ప్రభాసుడు. యోగశిద్ధి దంపతుల కుమారుడైన విశ్వకర్మ స్వర్గ, నరక, వైకుంఠ, అమరావతి, ద్వారక, లంకా పట్టణం వంటి నగరాలను దేవతలకు వజ్రాయుధము వంటి ఆయుధాలను నిర్మించినట్లు ప్రస్తావించడం జరిగిందన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు.. ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టి కర్తగా పేరు గాంచిన విశ్వకర్మ భగవానుని జన్మదినాన్ని ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న "విశ్వకర్మ జయంతి" గా జరుపుకోవడం జరుగుతోందన్నారు.

విశ్వబ్రాహ్మణ అని కూడా పిలువబడే విశ్వకర్మ సంఘం భారతదేశంలోని ఒక గొప్ప సామాజిక సమూహంగా అందులో ఉప సమూహాలైన – కమ్మరి, వడ్రంగి, కాంస్య కమ్మరులు, శిల్పులు మరియు స్వర్ణకారులు మొదలైన కులవృత్తుల వారందరినీ విశ్వకర్మ వారసులుగా ప్రస్తావిస్తూ వారి కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే క్రమంలో కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం ద్వారా లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.

కార్యక్రమంలో ముందుగా శ్రీ విరాట్ విశ్వకర్మ, గాయత్రి దేవి చిత్రపటానికి ముఖ్య అతిథులు పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు, బీసీ సంక్షేమ శాఖఅధికారులు, పిఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

ముథోల్: సెప్టెంబర్ 17( విజన్ ఆంధ్ర) : మండల కేంద్రమైన ముథోల్ లోని గాంధీ చౌక్ వద్ద బుధవారం మండల బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని జరుపుకున్నారు.విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం మండల బీజేపీ నాయకులు పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల త్యాగాల ఫలితమే విమోచనం అని అన్నారు. నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందిన రోజును విమోచన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.నరేంద్ర మోదీ హయాంలో దేశం నవభారత నిర్మాణంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు పోటీ పడేలా నిర్మితమవుతోందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ జడ్పీటీసీ నర్సాగౌడ్, మండల అధ్యక్షులు కోరి పోతన్న,నాయకులు తాటివార్ రమేష్, రవి పాండే,దేవోజీ భూమేష్,మోహన్ యాదవ్,మైత్రి సాయినాథ్,బత్తినోళ్ల సాయినాథ్, సప్పటోళ్ల పోతన్న,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

మల్కాజిగిరి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర): సర్దార్ పటేల్ కృషితోనే అరాచక రజాకార్ల పాలన అంతమొందిందని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. జరిగింది.బుధవారం తెలంగాణ విమోచన

దినోత్సవం సందర్భంగా ఆయన, కార్యకర్తలు, కాలనీ వాసులు, జిహెచ్ఎంసి సిబ్బంది తో కలిసి సర్దార్ పటేల్ నగర్ లోని ఉక్కు మనిషి సర్దార్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ... రజాకార్ల పాలన అంత మొందిన తర్వాతనే తెలంగాణ ప్రజలు శ్వేత్చావాయువులు పీల్చుకున్నారన్నారు. తెలంగాణ విద్రోహ దినం పేరు కొన్ని పార్టీలు వారి త్యాగాలను అవమాన పరుస్తున్నాయని తెలిపారు. తదుపరి పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకకు ఆయన వెళ్ళారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభుగుప్తా, నందుయాదవ్, భరత్, సుబ్బారావు, లక్ష్మణ్ రావు, మురళీగౌడ్, మాధవ్ యాదవ్,గిరి, రాజు, బాబాన్ సింగ్, ఏ. కె సింగ్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



వివిధ గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఆవిష్కరించారు.ప్రజా పాలన దినోత్సవం ను పురస్కరించుకుని మహనీయుల చిత్రపటాలకు పూజలు చేసి నివాళులర్పించారు.అనంతరం గ్రామాల్లోని రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీవెల్లి ప్రసాద్‌ను... కలిసిన... జిల్లా వాసి, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివరావు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర) జార్ఖండ్ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీవెల్లి ప్రసాద్ ను, జార్ఖండ్ లోని చాయ్ బాషా వేస్ట్సింగ్ భూమ్ జిల్లాలోని గెస్ట్ హౌస్‌లో కలవడం జరిగింది, కలిసిన వారిలో ఆదిలాబాద్ జిల్లా వాసులు... బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మరియు ఒరిస్సా ఆస్పైర్ ఇండియా బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్, జాదవ్ సాంబశివరావు, ఝూర?ండ్ రాజ్య ఆస్పైర్ ఇండియా ప్రోగ్రాం ఇన్చార్జ్ గంతుల వార్ నరేష్, జార?ండ్ రాష్ట్ర కోఆర్డినేటర్ రాచర్ల వెంకటరమణ, కలిసి ఆస్పైర్ ఇండియా ద్వారా చేస్తున్న ప్రోగ్రాం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది, ముఖ్యంగా ఆదివాసీల, దళితుల పిల్లల, వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యలపై, చదువుపై ప్రత్యేక చర్చ చేయడం, జరిగింది, సంస్కృతి వృత్తి విద్యా వ్యవసాయంపై గురించి క్లుప్తంగా చర్చ చేయడం జరిగింది, మీరంతా ఎం,వి ఫౌండేషన్ ద్వారా వచ్చారు కదా అని అడిగారు, ఏం , వి ఫౌండేషన్ సంస్థలో పనిచేసిన వాళ్లు, వాళ్ల ద్వారా ట్రైనింగ్స్‌లు తీసుకున్నవారు దేశంలో ఏ మూలకైనా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఎన్ని కష్టాలు ఉన్నా పిల్లల హక్కులకై, రాజీ పడరు మరియు విజయం సాధించే బయటపడతారు అని అన్నారు, జార్ఖండ్ కాంగ్రెస్ మైనార్టీ ఇన్చార్జి మరియు కాంగ్రెస్ నాయకులకు పరిచయం చేస్తూ వీళ్లంతా శాంతా సిన్హా సైన్యం అని అన్నారు, భారతదేశంలో ఏం, వి ఫౌండేషన్ సిద్ధాంతాలు నమ్ముకున్న వారు పిల్లల హక్కుల పరిరక్షణ కోసం, ఎక్కడన్నా పని చేయొచ్చు, అని అన్నారు, తెలంగాణలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక కమిటీలు రోల్ మోడల్‌గా



ఉన్నాయని అన్నారు, పిల్లలందరూ పూర్తి కాలపు బడిలో ఉ ండాలి ,బడి బయట ఉన్న పిల్లలందరూ బాల కార్మికులే, పిల్లలు ఏ పని చేసినా ప్రమాదకరం వారి ఎదుగుదలకు హానికరం, పిల్లల పనిని సమర్థించే ఏ వాదనైనా ఖండించాల్సిందే, జార్ఖండ్ కాంగ్రెస్ ఇంచార్జ్, శ్రీ వెల్లి ప్రసాద్ సార్ ద్వారా ఎం,వి ఫౌండేషన్ ట్రైనింగ్స్ ప్రోగ్రాం గురించి క్లుప్తంగా చర్చ చేయడం జరిగింది, మీరు తెలంగాణ నుండి వచ్చి ఇక్కడ, పిల్లల హక్కులకై పని చేస్తున్నారు అంటే చాలా గ్రేట్, మీకు పిల్లల హక్కులు మరియు పరిరక్షణ, కోసం ప్రభుత్వ పరంగా ఏ సహాయం కావాలన్నా నేను నావల్ల కృషి చేస్తాను మీరు మారుమూల గ్రామాలకై వెళ్లి పని చేస్తున్నందుకు,మీకు చాలా చాలా ధన్యవాదాలు మరియు నా తరపునుంచి శాంతా సిన్హా కి నమస్కారం చెప్పండి అని అనడం జరిగింది,

# ఘనంగా...ప్రజా పాలన దినోత్సవం

మల్కాజిగిరి, సెప్టెంబర్ 17, ( విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు బుధవారం నేరేడ్మెట్ చౌరస్తా లో ప్రజాపాలన దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌లు ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా చంద్ర శేఖర్‌ల ఆధ్వర్యంల నేరేడ్మెట్ చౌరస్తాలో జాతీయ జెండా ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిత్ర గోకుల్, సీనియర్ నాయకులు పి. చంద్ర శేఖర్, గోకుల్, కుట్టి శ్రీను, డివిజన్ ప్రెసిడెంట్ చిర రాజలింగం, మహిళా ప్రెసిడెంట్ ప్రభ, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదీ, నర్సింగ్ రావు, చెన్నారెడ్డి, మహేష్, శంకర్,రాజు, నారాయణరెడ్డి, భాష, కృష్ణ, చార్లీ, బాల, అజయ్,జి.కృష్ణ, రాజు, పాస్టర్ సుధా, మల్లికా, కోటేశ్వరి, మైథిలి, లక్ష్మి, విజయలక్ష్మి, కవిత, ప్రీతి పాల్గొన్నారు



# చిత్తూరును అందంగా తీర్చిదిద్దుదాం..

## ● ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
## ● చిత్తూరులో ఘనంగా స్వచ్ఛతాహీ సేవ ర్యాలీ



చిత్తూరు, సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ) : చిత్తూరు నగర ప్రజలు, యువత, నాయకులు అంతా కలిసి చిత్తూరును అందంగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహీ సేవ -2025 కార్యక్రమాల్లో భాగంగా బుధవారం చిత్తూరులో స్వచ్ఛతోత్సవ్ ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, మేయర్ ఎస్.అముద తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాల్లో భాగంగా.. అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, యువత భాగస్వాములై ఎక్కడా చెత్త లేకుండా చూడాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ గ్రామాలు, పట్టణాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు వారు ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వార్డు స్థాయిలో నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి స్వచ్ఛతా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. అందరూ కలిసికట్టుగా కృషి చేస్తేనే స్వచ్ఛ భారత్, స్వచ్ఛ చిత్తూరు సాధ్యమవుతుందన్నారు. చెత్త లేని నగరంగా చిత్తూరును తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా.లోకేష్, ఏసీపీ నాగేంద్ర, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, కార్పొరేటర్లు ఇందు, శశి, భాజాపా నాయకులు అట్లూరి శ్రీనివాసులు, తెదేపా నాయకులు వెంకటేష్ యాదవ్, నరేష్ చౌదరి, పచ్చయప్ప, సబితా, రాణి, లీలావతి, రాజేశ్వరి ఇతర అధికారులు, నాయకులు, నగరపాలక ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాణిపాకం శ్రీ స్వామి వారి సేవలో ప్రముఖులు

కాణిపాకం, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దర్శించుకున్న స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, వీరితో పాటు చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబు సతీమణి సికె లావణ్య తనయుడు స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.ఓ పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, మాజీ చైర్మన్ మణి నాయుడు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## మైదుకూరు మున్సిపాలిటీ నందు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పుట్ట



మైదుకూరు, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ ఒక కోటి 87 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగింది మున్సిపాలిటీలోని ఏడవ వార్డు నందు 23 లక్షల 37 వేల రూపాయలతో సిమెంట్ రోడ్డు, మురికి కాలువ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి తన ఎల్లప్పుడూ ముందు ఉంటానని త్వరలోనే మున్సిపాలిటీలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు ఏడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం. జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ స్వామి వారికి వైభవంగా గ్రామోత్సవం నిర్వహించిన దేవస్థానం అధికారులు

కాణిపాకం, సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా చివరి రోజు రాత్రి తెప్పోత్సవం ముగిసిన అనంతరం స్వామి వారికి వైభవంగా గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవస్థానం పెంచల కిషోర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# విశ్వకర్మలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

- కంది శ్రీనివాస రెడ్డి

జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు

సంఘ భవనానికి 5లక్షలు మంజూరు చేయిస్తానని హామీ

విశ్వకర్మల సమస్యరిష్కానికి తనవంతు కృషి చేస్తానని వెల్లడి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర) విశ్వకర్మలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం విశ్వకర్మ జయంతిని పరస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిగా హాజరయ్యారు. విశ్వకర్మ కులస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కులవృత్తులు అంతరించిపోయి విశ్వకర్మలు వివిధ ప్రైవేట్ ఉద్యోగాల్లో పని చేసుకుంటూ కష్టపడుతున్నారన్నారు.ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలలో విశ్వకర్మల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు.వడ్ల పనిముట్లు , కమ్మరికొలిమిలు ,కంసాలి పనులు మూత పడ్డాయన్నారు. విశ్వకర్మలు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తానన్నారు. సంఘ భవనానికి ఎస్డీఎఫ్ నిధుల నుండి 5లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం విశ్వబ్రాహ్మణ చైతన్యయాత్ర ఆధ్వర్యంలో పుష్పగిరికి 1500 కిలోమీటర్ల పాదయాత్రను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్ రావు, బండారి సతీష్, కలాల శ్రీనివాస్, దేవిదాస్ చారి,కొండా గంగాధర్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు చిక్కాల దత్తు ,మానె శంకర్ , విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు సామన్ పెళ్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి మీసాల స్వామి, కోశాధికారి కొత్త పల్లి దశరథ్, పోలాజి హనుమండ్లు ,అంగాజి వెంకటస్వామి, ఉదారి శ్రీనివాస్ ,గొల్ల పెల్లి నర్సింలు, పడకంటి క్రిష్టయ్య ,వెలచల్ మాణిక్ రావు, బొల్లాజి లెనిన్ , ముమ్మడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ పత్తి రైతులను నిండా ముంచుతున్న కేంద్ర సర్కారు

**విదేశీ పత్తి దిగుమతిని నిలిపివేయాలి**

**పిడిపిఎస్ విధానాన్ని ఆదిలాబాద్ లో అమలు చేయవద్దు**

**అమెరికా మక్కల దిగుమతిని కూడా నిలిపివేయాలి**

**- బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర) కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అదిలాబాద్ జిల్లా పత్తి రైతాంగం పై శరగాతం విధించిందని, దీనివల్ల పత్తి రైతులు పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోతారని వ్యవసాయం దెబ్బతింటుందని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి పేర్కొన్నారులి

బోథ్ మండలంలోవర్షాల వల్ల నష్టపోయిన పంటలను పరిశీలిస్తూ ములిగే నక్క పై తాటి పండు పడ్డట్టుగా యూరియా కొరత, వర్షాకాలం ప్రారంభంలో అనావృష్టి, పంట పూతాకాయ దశలో అతివృష్టి వల్ల, వరదల వల్ల రైతాంగం నష్టంలో ఉన్న సమయంలో విదేశీ పత్తి దిగుమతి సుంకాన్ని ఎత్తివేసి దేశీయ పత్తికి గిరాకీ లేకుండా చేయడం రైతాంగం నడ్డి విరవడమే అవుతుందని తెలియజేశారు

అదిలాబాద్ జిల్లాలో పీఎం ఆశా పథకం( ప్రధానమంత్రి అన్నదాత ఏ సంరక్షణ అభియాన) కింద పిడిపిఎస్ విధానం( ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం)ద్వారా కొనుగోలు చేపట్టడం వెనుకబడిన జిల్లాలో పంట రిజిస్ట్రేషన్, పారదర్శక వేలం, ప్రత్యక్ష చెల్లింపులు సాధ్యం కాక రైతుల నష్టపోయే ప్రమాదం ఉంది కావున ఈ విధానాన్ని ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టకుండా ఉండాలని రైతు సంఘం తరఫున డిమాండ్ చేశారు. అమెరికాకు తలొగ్గి పత్తిపై దిగుమతి సుంకాన్ని రద్దు చేసిన మోడీ ప్రభుత్వం, ప్రస్తుతం సీజన్లో అధికంగా సాగుతున్న మక్కా (మొక్కజొన్న) దిగుమతులను కూడా చేసుకోవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, ఆత్మ డైరెక్టర్ మడావి గంగారాం, యువజన కాంగ్రెస్ మండల ఉపఅధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజశేఖర్, అచ్చుతానంద రెడ్డి, గోజల భోజ రెడ్డి, సుదర్శన్, స్వామి పలువురు రైతులు పాల్గొన్నారు

# తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న ఎంపీ నగేష్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర) తెలంగాణ విముక్తి దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ , బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ తో కలిసి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆదిలాబాద్ లోని జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు. గోడం నగేష్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం భాజపా కార్యకర్తలు రక్తదాన శిబిరం నిర్వహించగా ఎంపీ గారు రక్తదాతలకు తేనేటిపానియం అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్, సురేష్, ఉస్కం రఘుపతి, వేద వ్యాస్ మయూర్ చంద్ర. దినేష్ మాటోలియా సంతోష్ రాకేష్ గంగారెడ్డి . దయాకర్ సుభాష్. చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ లో "స్వస్థ నారి – శక్తివంత కుటుంబం" అభియాన్ ప్రారంభం

దుండిగల్, సెప్టెంబర్ 17 : (విజన్ ఆంధ్ర)బీ మహిళల ఆరోగ్యం, కుటుంబ శక్తివంతతను పెంపొందించడానికి కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య శాఖల పథకాలలో భాగంగా "స్వస్థ నారి – శక్తివంత కుటుంబం" అనే ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని దుండిగల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ దుండిగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార అవగాహన, కుటుంబ శక్తివంతత పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా నిర్దేశించబడింది. గణనీయమైన ప్రైవేటు, ప్రభుత్వ ఆరోగ్య నిపుణులు, మై భారత్ వాలంటీర్లు, ఇతర స్థానిక సేవా సంస్థలు ఈ శిబిరంలో పాల్గొని ప్రజలకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించడానికి సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమం ప్రధానాంశాలు: ఈ శిబిరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2025 వరకు వివిధ దశల వారీగా కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో మహిళల ఆరోగ్యం, తల్లి%-%శిశు ఆరోగ్యం, టీకాలు, పిల్లల పోషకాహార అవగాహన, మాసిక పరిశుభ్రత, రక్తహీనత నివారణ, వెల్‌నెస్, జీవనశైలి మార్పులు, క్షయ వ్యాధి (టీబీ) నిరోధం వంటి అంశాలపై అవగాహన పెంపొందించడం జరుగుతుంది. మహిళల ఆరోగ్యం విభాగంలో హైపర్‌టెన్షన్, షుగర్, నోటి క్యాన్సర్, వక్షోజ క్యాన్సర్, గర్భాశయ గ్రీవా క్యాన్సర్ లాంటి వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించబడుతుంది. తల్లి%-%శిశు ఆరోగ్యానికి ఏ ఎన్ సి చెకప్‌లు, హిమోగ్లోబిన్ పరీక్షలు, హై రిస్క్ కేసుల గుర్తింపు, పోషకాహార సలహాలు, ఎం సి పి కార్డుల పంపిణీ వంటి సేవలు అందిస్తారు. అలాగే, టీకా కార్యక్రమంలో డ్రాప్ అవుట్, మిస్సైన పిల్లలకు టీకాలు, ఎస్ఏఎం , ఎంఏఎం , పిల్లల మోబిలైజేషన్ చేపట్టబడుతుంది. ఆర్ బి ఎస్ కే బృందం పిల్లల పోషణ, మాసిక ధర్మ పరిశుభ్రత, రక్తహీనత స్క్రీనింగ్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. వెల్‌నెస్ , జీవనశైలి విభాగంలో ఆహారంలో తక్కువ నూనె, చక్కెర వినియోగం, సాధారణ ఆరోగ్య అవగాహన సెషన్లు అందించబడతాయి. ప్రత్యేక ముందడుగుగా, టీ బి ముక్త భారత్ లక్ష్య సాధన కోసం నిక్షయ్ మిత్రల సంఖ్యను పెంచే ప్రత్యేక డ్రైవ్ కూడా ఈ శిబిరంలో చేపట్టబడింది. మై భారత్ వాలంటీర్లు, ఇతర చర్యల ద్వారా క్షయ వ్యాధి రోగులకు మద్దతు కల్పిస్తూ, సమగ్ర సహకారాన్ని అందిస్తున్నారు. ఈ శిబిరం ప్రాంతీయ ప్రజలకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించటంలో మాత్రమే కాక, వ్యాధి నివారణ, ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, మహిళల శక్తివంతతను ప్రోత్సహించడం వంటి ముఖ్య లక్ష్యాలను సాధించడంలో కీలకంగా నిలిచింది.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**జిల్లా పోలీసులకు, ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**

**1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుండి విడుదలైన ఒక్కప్పటి హైదరాబాద్ రాష్ట్రం.**

**ఎస్పీ క్యాంపు ఆఫీస్, పోలీసు ముఖ్య కార్యాలయం నందు జాతీయ పతాకాన్నీ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ.**

**సమిష్టి కృషితో ప్రతిరోజు అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని పోలీసు కార్యాలయాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు మరియు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు, సిబ్బందికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటగా ప్రముఖుల చిత్రపటాలకు నివాళులర్పించి పోలీసు గౌరవ వందనాలు అన్న జాతీయ పతాకాన్ని సిబ్బంది సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని దానికి, ప్రతి ఒక్కరూ మరింత కృత నిశ్చయంతో విధులను నిర్వర్తించి దేశంలోని తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉండే విధంగా గెలిచేందుకు కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం ఒకప్పటి హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17వ తారీఖున భారత యూనియన్ నందు విలీనమైన సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ సాధించడానికి కృషి చేసిన మహనీయులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, సి హెచ్ నాగేందర్,హసీబుల్లా, పట్టణ సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది డిపిఓ కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపరిండెంట్లు సులోచన సంజీవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సభ్యులు. సిఎంతో భేటి

పెంపుకు సహకరించాల్సిందిగా నిర్మాతలను కోరాను.. స్కిల్ యూనివర్సిటీలో సినిమా కార్మికులకు శిక్షణ ఇస్తాం సినిమా కార్మికులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలి.. అన్ని భాషల చిత్రాలు తెలంగాణ లో షూటింగ్ జరిగేలా సహకరించాలిఅని అన్నారు. చిన్న సినిమా నిర్మాతలకు సహకరించాలి, పరిశ్రమలో పని వాతావరణాన్ని చెడగొట్టుకోవొద్దు.. సమ్మెలకు పోతే రెండు వైపులా నష్టం జరుగుతుంది.. సమస్యను సమస్యగానే చూస్తానని, వ్యక్తిగత పరిచయాలను చూసుకోను.. సినిమా కార్మికుల తరుపున నిర్మాతలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుంది.. ఈ ప్రభుత్వం మీది.. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత నాది.. నేను కార్మికుల వైపు ఉంటాను.. అదే సమయంలో నాకు రాష్ట్ర ప్రయోజనాలు కూడా ముఖ్యం.. సమ్మె జరుగుతుంటే చూస్తూ ఊర్కోలేం.. సినిమా కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ అందజేసే ప్రయత్నం చేస్తామన్నారు. సినీ కళాకారులకు గద్దర్ అవార్డ్ లను ఇచ్చాం.. 10 ఏళ్ల పాటు సినిమా వాళ్లకు అవార్డు లు కూడా ఇవ్వలేదు.. ఇన్నీ ఏళ్లలో ఏ సంఘాల నాయకులు సినిమా కార్మికులను పిలిచి మాట్లాడలేదని, ఎలాంటి అవార్డులు కూడా ఇతర ప్రభుత్వాలు ఇవ్వలేదని అన్నారు.

# "పూతలపట్టులో ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు.."



పూతలపట్టు, సెప్టెంబర్ 17 ( విజన్ ఆంధ్ర ) : పూతలపట్టు మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ హాజరయ్యారు. మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా భారీ కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై గర్వకారణంగా నిలుస్తోందన్నారు. ప్రజలకు మంచి పాలన, పారదర్శకత, అభివృద్ధి అనే లక్ష్యాలతో ముందుకు వెళ్తున్న ఆయనకు ఈ జన్మదినం సందర్భంగా మన అందరం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయాలని కోరారు. నరేంద్ర మోడీ దీర్ఘాయుష్మంతులై దేశానికి మరిన్ని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొర్ల కాపరి సంఘం ఆదిలాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గవ్వల సాయి చైతన్య యాదవ్ ని సన్మానించిన- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని ఆడే గజేందర్ నివాసంలో.. ఆదిలాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గవ్వల సాయి చైతన్య యాదవ్ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన సాయిచైతన్యని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు వారితో పాటు అధ్యక్షులు గొర్ల రాజు యాదవ్, డైరెక్టర్ బీర్రం రవి (కన్నట్ల) ని కూడా సన్మానించారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పత్తి పంట పొలాలను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కుచులపూర్ వద్ద నష్టపోయిన పత్తి పంటను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారిలి



# ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో రహదారులకు మహర్దశ

**నెరడిగొండ నుండి బోథ్ వరకు రేనివల్ బిటీ కొరకు రూ. 5 కోట్ల 21 లక్షలు మంజూరు**

**డొంగర్గావ్ నుండి మన్నూర్ వయా కొల్హారి శాంతపూర్ రేనివల్ బిటి కొరకు రూ. 4 కోట్ల 40 లక్షలు మంజూరు**



అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా.. నెరడిగొండ నుంచి బోథ్ వరకు రూ. 5 కోట్ల 21 లక్షలతో బిటి రేనివల్ మరియు గుడిహత్నూర్ మండలంలోని డోంగర్గావ్ నుంచి మన్నూర్ వయా కొల్హారి, శాంతపూర్ వరకు రూ. 4 కోట్ల 40 లక్షలతో బిటి రేనివల్ మంజూరు చేసి ప్రజల చిరకాల వాంఛలను తొలగించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... ప్రజా సమస్యలే పరమావధిగా కొనసాగుతానని రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## పర్యావరణ అనుకూల వస్త్ర సంచుల శిక్షణ కార్యక్రమం



నిర్మల్ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్రా జిల్లా ప్రతినిధి): EDII మరియు Accenture ఆధ్వర్యంలో పర్యావరణ అనుకూల వస్త్ర సంచుల పై శిక్షణా కార్యక్రమం ఈ రోజు దిల్వార్పూర్ మండలంలోని సిర్గాపూర్ గ్రామంలో అభ్యర్థుల ఎంపిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో EDII ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి. రవి గారు మాట్లాడుతూ పర్యావరణ అనుకూల వస్త్ర సంచుల పై ట్రైనింగ్ సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళలందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు పర్యావరణ అనుకూల వస్త్ర సంచుల వస్తువులకు మార్కెట్ లో మంచి ఆదరణ లభిస్తుందని మరియు దీని ద్వారా ఎక్కువగా ఆదాయం పొందవచ్చని వారు పేర్కొన్నారు, అలాగే DRDA VOA గంగాధర్ గారు మాట్లాడుతూ ఈ శిక్షణను పొంది వారి కుంటుబాలకు అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో DRDA VOA సవితా garu మరియు ఈ డి ఐ ఐ మస్టర్ ట్రైనర్స్ భూక్యా దేవేందర్ .అలేఖ్య. గారు మరియు మహిళలు పాల్గొన్నారూ

# ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్17(విజన్ఆంధ్ర) : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండలం నుండి ర్యాలీగా ఎల్లారెడ్డి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఎల్లారెడ్డి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెద్ద ఎడ్ల నర్సింలు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి, ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో భారతీయ జనతా పార్టీ చెందిన పలువురు నాయకులు రక్తదానం చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ విమోచన దినోత్సవం ఎందుకు నిర్వహించాలన్న దానిపై ప్రజలకు వివరించనున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏటా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ నిర్వహిస్తుంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సెప్టెంబరు 17వ తేదీని విలీనం దినంగా నిర్వహించేది. అయితే బీజేపీ మాత్రం విమోచన దినోత్సవంగానే నిర్వహించాలని నిర్ణయించింది.1948లో హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్ లో విలీనం అయింది. విలీనం అయిన సెప్టెంబరు దినోత్సవాన్ని విమోచన దినోత్సవంగా జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 1947 ఆగస్టు పదిహేనో తేదీన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం మాత్రం భారత యూనియన్ లో విలీనం కావడానికి



పదమూడు నెలల సమయం పట్టింది. నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడంలో కీలక భూమిక పోషించారని బీజేపీ గుర్తు చేస్తూ ఏటా సెప్టంబరు 17న విమోచన దినోత్సవంగా నిర్వహిస్తుంది, అని అన్నారు. ఈ కార్యక్రమంలో, నీలం చిన్న రాజులు,

రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్ బాణాల లక్ష్మారెడ్డి మర్రి బాలకిషన్ బాపురెడ్డి బత్తిని దేవేందర్ హైమా రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ రవీందర్ రావు అసెంబ్లీ కన్వీనర్ లింగారావు పట్టణ అధ్యక్షులు అగల్ దివిటి రాజేష్ మండల అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ మాజీ అధ్యక్షులు కుచులకంటి, సతీష్, ఎస్ఎన్ రెడ్డి సీనియర్ నాయకులు ప్యాలాల రాములు,శ్రీనివాస్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజాత,హారిక,రజిత ప్రధాన కార్యదర్శులు కుచులకంటి,శంకర్, శ్రీను, పంతుల మహేందర్,జక్కుల అశోక్ ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్, అల్లం పండరి ,సాయిలు ,కార్యదర్శి బంజపల్లి శివ,మామిడి రమేష్, జనుముల, పోచయ్య కోశాధికారి గజానంద్ యువ నాయకులు హరికృష్ణ, జంగశివ వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరిశోధన స్థానం ఆదిలాబాద్ ఆధ్వర్యంలో....

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమం

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (విజన్ ఆంధ్ర ) ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ బజార్హత్నూర్ మండలంలోని వివిధ గ్రామాలలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమం నిర్వహించారు. కంది ( డబ్ల్యూ ఆర్ జి ఈ – 97), పెసర (ఎం జి జి –347) రకాల పంటలను క్షేత్ర పర్యటన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కే రాజశేఖర్ డాక్టర్ ఎం రాజేందర్ రెడ్డి వ్యవసాయ అధికారి రమేష్ శ్రీధర్ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొనడం జరిగింది. మండలంలోని ప్రతి గ్రామంలో ముగ్గురు రైతులకు నాణ్యమైన విత్తనాన్ని సరఫరా చేసి రాబోవు కాలంలో




గ్రామంలోని రైతులందరూ నాణ్యమైన విత్తనాన్ని పండించి స్వయం సమృద్ధి సాధించాలన్న దిశగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా పురస్కారాల ప్రధానోత్సవం

నిర్మల్ సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి

పట్టణంలోని సిటి ఫంక్షన్ హాల్‌లో బుధవారం సాయంత్రం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే, కలెక్టర్ కు ఎన్ సి సి విద్యార్థులు ఘన స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైనదని తెలిపారు. సమాజ అభివృద్ధికి విద్యనే మూలమని, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీయడానికి గురువులు మార్గదర్శకులుగా ఉండాలన్నారు. ఉపాధ్యాయుల కృషితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో బాలశక్తి కార్యక్రమం విజయవంతం కావడంలో ఉపాధ్యాయుల పాత్ర విశేషమన్నారు. గత రెండు సంవత్సరాలుగా నిర్మల్ జిల్లా పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. వచ్చే ఏడాది పదవ తరగతి విద్యార్థులు 10/10 సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చదువులో



వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తన బాల్యంలో గురువుల ప్రోత్సాహం వల్లే ఎదగగలిగానని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.

ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గురు బ్రహ్మ గురు విష్ణు, గురు దేవో మహేశ్వరః% అంటూ ప్రసంగం ప్రారంభించిన ఎమ్మెల్యే, నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక భూమిక పోషిస్తున్నారని చెప్పారు. నేటి విద్యార్థులను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అపూర్వమని అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ నిర్మల్ జిల్లాను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలపాలని కోరారు.

అనంతరం జిల్లాలో విద్యారంగంలో విశేష సేవలందించిన పలువురు ఉపాధ్యాయులకు శాలువాలు, ప్రశంసపత్రాలు, జ్ఞాపికలు అందజేస్తూ ఘనంగా సన్మానించారు.

అంతకుముందు వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వెల్మల్ బొప్పారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాసిన అంకురాలు– 2 అనే కథల పుస్తకాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ లు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా విద్యాధికారి భోజన్న, అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పురస్కార గ్రహీతల కుటుంబ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రధాని జన్మదినం సందర్భంగా వందమందికి అన్నదానం




వేములవాడ రూరల్ సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర) భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన మోడీ అభిమాని పత్తిపాక రాజేష్ అన్నదాన కార్యక్రమం నిర్వహించాడు.

"వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఆవరణలో యువచైతన్య దీపం ఫౌండేషన్ ఫుడ్ బ్యాంక్ ద్వారా యాచకులు, వృద్ధులు, వికలాంగులు కలిపి వందమందికి అన్నదానం చేశారు. ప్రతి సంవత్సరం మోడీ పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం తనకు ఆనందంగా ఉంటుందని పత్తిపాక రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా యువచైతన్య దీపం ఫౌండర్ శేఖర్ సేనాపతి మాట్లాడుతూ, దేశ ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా పత్తిపాక రాజేష్ చేసిన సేవా కార్యక్రమం అభినందనీయమని, ఆయనకు దివ్య ఆశీర్వాదాలు లభించాలని ఆకాంక్షించారు. అలాగే తమ ఫౌండేషన్ తరపున ప్రధానమంత్రి మోడీకి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## గజ్వేల్‌లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



గజ్వేల్, 17 సెప్టెంబర్ 2025 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన వేడుకలు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఐఓసీ కార్యాలయం ఆవరణలో ఆర్డీవో చంద్రకళ, ఎంఆర్ఓ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఆర్డీఓ జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, పోలీస్ సిబ్బంది, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

గంభీరావుపేట సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండలంలోప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాఘవేందర్. పోలీస్ స్టేషన్ లో ఎస్సై పి అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ ఆఫీసులో చైర్మన్ కొమిరిశెట్టి విజయ, గంభీరావుపేటమేజర్ గ్రామపంచాయతీలో ఎంపీడీవో రాజేందర్, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ గోరినేని నారాయణరావు ,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు హమీద్, లు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మిరి శెట్టి విజయ మాట్లాడుతూ. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రోజును తెలంగాణ ప్రజా పాలన వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాం అని, తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం తేదీ 09 డిసెంబర్ 2023న కొలువుదీరింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నది. ఈ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, ఆర్ ఐ సత్యనారాయణ, మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, ఏపీ అరుణ, ఏపీఎం దేవరాజు, పాటు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం జెండా ఆవిష్కరణ



రేగొండ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా రేగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఆనాడు ఉన్నటువంటి నిజాం సర్కార్ మన తెలంగాణ ప్రజల్ని అనేక విధాలుగా హింసించడం జరిగింది ఎంతోమంది సామాన్య ప్రజల్ని కాల్చి చంపడం జరిగింది ఆనాటి నిజాం సర్కార్ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ మహిళలను బట్టలు లేకుండా బతుకమ్మలు ఆడించడం జరిగింది ఈ విధంగా అనేక అరాచకాలకు పాటుపడి ప్రజలను హింసించడం జరిగింది . దీనిపై ఆనాటి కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని రజాకార్ల నుంచి విముక్తి చేసి తెలంగాణ విమోచనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మేత్కుపెల్లి బుచ్చిరెడ్డి, గన్రెడ్డి లింగారెడ్డి, కురాకుల మల్లయ్య,మండల ప్రధాన కార్యదర్శి తుర్పటి మల్లేష్, మండల నాయకులు సాదు దేవేందర్, సాంబరెడ్డి,మామిడిశెట్టి రాజు Bjym జిల్లా నాయకులు మాత శంకర్, బూత్ అధ్యక్షులు మాచెర్ల రఘు, చల్ల విక్రమ్, అంబటి రాజు, అనుము కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ షెడ్డును సందర్శించిన నాబార్డ్ అధికారులు



విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 17 భీమదేవరపల్లి : నాబార్డ్ తెలంగాణ రీజినల్ ఆఫీస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ జాంబ్రె హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామం లోని వాటర్ షెడ్డును బుధవారం సందర్శించారు. ఎ.కె. విశ్వనాథ రెడ్డి గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో అమలు చేస్తున్న ఈ పథకంలో నీటి సంరక్షణ, భూసార యాజమాన్యం, పందిరి కూరగాయలు, సోలార్ కంచె, బయోగ్యాస్, మొక్కల పెంపకం వంటి పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సహకార సంఘానికి చేప పిల్లల కోసం చెక్కును అందజేశారు.కార్యక్రమంలో నాబార్డ్ వరంగల్ క్లస్టర్ డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ మేనేజర్ యల్. చంద్రశేఖర్, ఏ.జి.ఎం. హనుమకొండ చైతన్య, రవి తంగ, వాటర్ షెడ్డుకమిటీ సభ్యులు, ముస్తఫాపూర్ మత్స్యకారుల సంఘ సభ్యులు, ఏ.కె.వి.ఆర్.ఆర్.డి.యస్ ప్రతినిధి దేవేందర్ పాల్గొన్నారు.

# పుట్ట మధు ప్రాణ రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే...

గోదావరిఖనిరూరల్,మంథని,రామగిరి.సెప్టెంబర్,17(విజన్ఆంధ్ర)అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం తప్పా.24గంటలు గడవక ముందే మంథని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పుట్ట మధుకర్ ఇంటిపై దాడి చేయించిన మంత్రి శ్రీధర్ బాబు.బీసీ ఎస్సీ ఎస్టీ మహనీయుల విగ్రహాలను ఎమ్మెల్యే ఎందుకు ముట్టుకోడని అడగండి దాడులు పునరావృతం అయితే ప్రజలే మిమ్మల్ని తరమికొడుతరు.మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్,రామగిరి మండలం సెంటనరీ కాలనీ మార్కెట్ చౌరస్తా వద్ద బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్,పులే విగ్రహల శుద్ధి చేసి పాలాభిషేకం చేసి పూలదండలు వేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేసిన తప్పా అని శంకేసి రవీందర్ ప్రశ్నించారు.మంగళవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటిపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని రామగిరి మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్,మ్యాదరవేన కుమార్ తీవ్రంగా ఖండించి మీడియాతో మాట్లాడారు.నియోజకవర్గంలో మంథని ఎమ్మెల్యే మంత్రి కేవలం తన తండ్రి శ్రీపాదరావు విగ్రహాలు మాత్రమే పెట్టుకుంటామని,ఇంటింటికి తన తండ్రి విగ్రహాలు ఇస్తామంటామని ఇంకా ఎవరి విగ్రహాలు ఉండవద్దనే ఆలోచనతో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఇంటిపై కార్యకర్తలను పురమాయించి దాడి చేయించాడని ఆరోపించారు.అధికారంలోకి వచ్చిన రెండేళ్ళ గడవక ముందే ఇంతలా దాడికి పాల్పడితే మరో రెండేళ్ల ఎలా గట్టెక్కుతుందని మనం చూడాల్సిన పరిస్థితులు ఇక్కడ నెలకొన్నాయని అన్నారు.అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించి 24గంటలు గడవకముందే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఇంటిపై దాడికి దిగడం ఎంత అరాచకమో ప్రజలు ఆలోచన చేయాలన్నారు.అధికార పార్టీ నాయకులు గుండాలు ఇలా దాడులకు దిగడం అమానుషమన్నారు.ఇప్పటి వరకు నియోజకవర్గంలో అనేక విగ్రహాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆవిష్కరించారు ఏ ఒక్క విగ్రహాన్ని శ్రీధర్‌బాబు ముట్టుకోడని,బహుజనులంటే ముట్టలేదు.దాడులకు దిగడం కాదు బహుజనులంతా అన్ని విగ్రహాలను ముట్టుకోవాలని పోరాటం చేయాలనని ఇలా మహనీయుల విగ్రహాలను ఆవిష్కరిస్తే దాడులకు పాల్పడటం సరికాదన్నారు.ఇలాంటి దాడులు పునరావృతం అయితే వచ్చే ఎన్నికల్లో ప్రజలే మిమ్మల్ని తరిమికొడుతారని మంతిని నియోజకవర్గము అంతట నిరసన చేపట్టారు ఈసందర్భంగా స్పష్టం చేశారు.మంథని నియోజకవర్గంలోని మండల కేంద్రాలలో నాయకులు కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాపరబోయిన భాస్కర్,నాయకులు రొడ్డ శ్రీనివాస్,గాజుల ప్రసాద్,అసం తిరుపతి,గద్దల శంకర్,రెండ్ల అశోక్,జావతి శేఖర్,వెల్పుల కుమార్,బర్ల కుమార్,బొంకురి పోశం,కలవేన సదానందం,బుర్ర ముత్యాలు,దుబ్బాక సత్యరెడ్డి,తుమ్మల అశోక్,మేడగోని సదానందం,కాట అనిల్,ముస్త్యాల గ్రామం సంకరి మహేష్,బొంకూరి మహేష్,ఇజ్జగిరి సకేత్,ఇజ్జగిరి సాయి తదితరులు పాల్గొన్నారు.




# కల్లూరు లో ఘనంగా ప్రజా పాలనా దినోత్సవం కార్యక్రమం



కల్లూరు,సెప్టెంబర్17 (విజన్ ఆంధ్ర ) ప్రజా పాలనా దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని కల్లూరు మున్సిపాలిటీ లో సబ్ కలెక్టర్ కార్యలయం లో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ప్రభుత్వ మున్సిపల్ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరావు, అలాగే తహసీల్దార్ పులి సాంబశివుడు,ఎంపీడీఓ చంద్ర శేఖర్,ఎస్సై డి హరితలు జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యలయం లో వ్యవసాయ మార్కెట్ జిల్లా కమిటీ ఛోరం ఉపాధ్యక్షురాలు బాగం నీరజ ప్రభాకర్ చౌదరి జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పురస్కరించుకొని కార్యాలయం లో మార్కెట్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షురాలు నీరజ మాట్లాడుతూ, భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో భారత సైనిక బలగాల ముట్టడితో నిజాం నిరంకుశ పాలన నుండి సెప్టెంబర్ 17న తెలంగాణకు విముక్తి లభించిందని ఆమె తెలిపారు. అప్పటికే ఎంతోమంది తెలంగాణ సాయుధ పోరాట వీరులు నిజాం సంస్థానంపై యుద్ధాలు చేసి ప్రాణ త్యాగం చేశారని గుర్తుకు చేసారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, ప్రజా సంఘాలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు..

**= ప్రజాపాలన దినోత్సవం తెలంగాణకు గర్వ దినం.**

**= రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.**

గోదావరిఖని సెప్టెంబర్-17(విజన్ ఆంధ్ర) : రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అధికారులు , సిబ్బందితో జాతీయ గీతాన్ని, రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ కోసం పోరాడి సెప్టెంబర్ 17న ప్రజాపాలనలోకి వచ్చిన రోజు అని, తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు అని అన్నారు. ప్రజల పై జరిపే హింస పెరిగిపోవడం తో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం బీమ్ వంటి ఎంతోమంది పోరాటయోధులు పోరాటాలు సాగించరని వీటన్నిటి దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రూ, ఉపప్రదాని హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చోరువతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్ లో కలపడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఈకార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్ , ఆర్ఐ వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం , గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు ఎస్ఐ లు ఆర్ఎస్ఐ సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేలకొండపల్లి లో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



నేలకొండపల్లి సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లిమండల పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లిలోని పొట్టి శ్రీరాములుస్థానిక సెంటర్ లో కేక్ కట్ చేసి, వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ అన్న ప్రసాద పేదలను పంపిణీ చేశారు. నరేంద్ర మోడీ పిలుపు మేరకు సేవ పక్షం కార్యక్రమంలో భాగంగ సీనియర్ నాయకులు భువనసి దుర్గారావు, మన్నె కృషరావు చేతుల మీదగా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పాలన పట్ల దేశ ప్రజలు సుఖ సంతోషాతో ఉన్నారని అన్నారు, నరేంద్ర మోడీ జన్మదినం చేసుకోవడం చాలా అదృష్టం అని వారు పేర్కొన్నారు , నరేంద్ర వెూడీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు మోడీ పాలనకు నిదర్శనం అని అన్నారు ఈ కార్యక్రమంలో, గెల్లా చక్రపాణి, షేక్ షర్ఫుద్దీన్ ప్రధాన కార్యదర్శులు మల్లె గోవింద రావు,బాజా రామకృష్ణ ,మండల నాయకులు సూరెపల్లి జ్ఞాన రత్నం,సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ , పిట్టల సూరిబాబు , కొండా హర్ష వర్ధన్, కందరబోయిన గోపీ, గెల్లా నాగసాయి, కళ్యాణం నాగేశ్వర్ రావు , మూడు రమేష్, తేజవత్ నాగరాజు , దేశబోయిన వేణుబాబు, వీరు నాయక్, కాలంగి వెంకటేశ్వర్లు, బాణోతు శ్రీనివాసరావు, అల్లి భూలక్ష్మి పార్టి నాయకులు ,కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన



వాజేడు,సెప్టెంబర్17(విజన్ ఆంధ్ర): వాజేడు మండలం, చింతూరు పంచాయతీలోని గెర్ర గూడెం, చింతూరు గ్రామాలలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో ఎంపీ బలరాం నాయక్ 50 లక్షలు రూపాయల సిసి రోడ్లను మంజూరు చేశారు. బుధవారం వాజేడు మండల కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్ మాట్లాడుతూ.. ఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. వాజేడు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నుంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విశ్వనాథ ప్రసాదరాజు,తల్లడి ఆదినారాయణ,బంధం కృష్ణ,గుద్దేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## ఆకారంలో ఘనంగా భారత ప్రధాని మోడీ

# 75వ జన్మదిన వేడుకలు..

## హైస్కూల్‌లో విద్యార్థులకు బహుమతుల పంపిణీ....

శాలీగౌరారం,సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర) : భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు బుధవారం ఆకారం గ్రామంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు పెన్నులు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారు చదువులోనే కాకుండా అన్ని రంగాలలో ముందుకు సాగాలని ఆశీర్వదించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ప్రధాని మోడీ చేస్తున్న కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, కృషితో చదువుకుంటే భవిష్యత్తులో మంచి పౌరులుగా నిలుస్తారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు అయితగొని గణేష్ గౌడ్, బోడ రాజు, కుక్కడపు సందీప్, బోయపల్లి ప్రవీణ్, కారింగుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విశేష స్పందన



గంభీరావుపేట సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి బుధవారం రోజున మండల కేంద్రంలోని షాది ఖానా లో గంభీరావుపేట సబ్ డివిజన్ పరిధిలో వున్న గంభీరావుపేట, ముస్తాబద్, వీర్నపల్లి మరియు ఎల్లారెడ్డిపేట మండలం లకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ (సెస్) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి వేదిక ను యేర్పాటు చేసి వినియోగదారుల నుండి సెస్ మేనేజింగ్ డైరెక్టర్ బిక్షపతి , నిజాంబాద్ విద్యుత్ చైర్పర్సన్ ఎరుకల నారాయణ , సల%శీ%ద్ర రామకృష్ణ, లకావత్ కిషన్, మర్రిపల్లి రాజా గౌడ్ పాల్గొని, విద్యుత్ వినియోగదారుల నుండి వారి యొక్క సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వారి యొక్క సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏ ఈ ఆనంద్ కుమార్, సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు, తో పటు విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

# సఖి అవగాహనా కార్యక్రమం



విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 17 భీమదేవరపల్లి : భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామ కమ్యూనిటీ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ, సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో సఖి అవగాహనా కార్యక్రమం జరిగింది. సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ, గృహ హింస, లైంగిక వేధింపులు, అత్యాచారాల వంటి సమస్యలకు సఖి సెంటర్ ద్వారా రక్షణ లభిస్తుందని తెలిపారు. సహాయం కోసం 181, 1098 హెల్ప్‌లైన్లు లేదా 08702452112, 7382983088 నెంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేస్ వర్కర్ భారతి, జెఆర్‌పి స్వరూప, వివోఏ స్వరూప, సుగుణ, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటమే తెలంగాణ విలీనానికి పునాది

## తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు

తుంగతుర్తి సెప్టెంబర్ 17( విజన్ ఆంధ్ర) : హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం కావడానికి కారణం సాయుధ పోరాటమేనని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం పాలనలో ప్రజలు పడిన అణచివేతలకు ప్రతిగా భీమిరెడ్డి నర్సింహారెడ్డి, రావి నారాయణ రెడ్డి, మగదుంమొయినుద్దీన్, మల్లు స్వరాజ్యం లాంటి అనేక మంది వీరులు ప్రజాపోరాటాన్ని గట్టిగా ముందుకు నడిపారని ఆయన గుర్తుచేశారు. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలకులనుంచి భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, తెలంగాణ మాత్రం నిజాం అధీనంలోనే కొనసాగిందని ఆయన అన్నారు. నిజాం తన రాజ్యం భారత్‌లో కలిసిపోకుండా గుట్టుచప్పుడు కాకుండా దేశ కాంగ్రెస్ పెద్దలతో కుమ్మక్కై నేనే పాలన చేస్తా మీకో కప్పం చెల్లిస్తా అన్న ధోరణి అవలంబించాడని సీతయ్య అన్నారు దీనిని గమనించిన కమ్యూనిస్టు యోధులు వెంటనే ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలించి, నిజాం లొంగిపోయే వరకు సాయుధ పోరాటాన్ని ఉధృతం చేశారని. ఈ నేపథ్యంలో నిజాం పాలన కూలిపోతుందని గ్రహించినభారత ప్రభుత్వం 1948 సెప్టెంబర్ 13న పోలీస్ యాక్షన్ పేరుతో యూనియన్ సైన్యాలను దింపిందని. ఈ సైనిక చర్యలో ఒక వైపు సాయుధ పోరాటాన్ని అణచివేసినా, మరోవైపు



ప్రజలు నిజాం పాలననుండి విముక్తి పొందే పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు యోధుల త్యాగాలే నిజాం లొంగిపోయేలా చేశాయని. వారిని అనేకమంది ఉచితంగా ప్రాణాలు అర్పించాల్సి వచ్చిందన్నారు. జైళ్లలో నిర్బంధాలు, చిత్రహింసలు జరిగాయి. కానీ ఆ త్యాగాల మూలంగానే సెప్టెంబర్ 17, 1948న హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం కావలసి వచ్చిందన్నారు భీమిరెడ్డి నర్సింహారెడ్డి వంటి పోరాట వీరుల పునాదులపైనే కే.సి.ఆర్ తెలంగాణ సాధించారని. గత పదేళ్లలో ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందేలా ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. ఈ సందర్భంగా పోరాట వీరుడు భీమిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాకారులు, బిఎన్ అభిమానులు, ఎంపిపిఐ నాయకులు వరికొప్పుల వెంకన్న, నజీర్, ఏపూరి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# పైనంపల్లి సొసైటీ లో ఘనంగాతెలంగాణ విమోచన దినోత్సవం

### జెండా ఆవిష్కరించిన సొసైటీ చైర్మన్ డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు



నేలకొండపల్లి సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర ప్రతినిధి : నేలకొండపల్లి మండల పరిధిలోని పైనంపల్లి సొసైటీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పైనంపల్లి సహకార సంఘం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించిన సంఘ అధ్యక్షుడు నాగు బండి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు శీను పాలకవర్గ సభ్యులు వెంకటరామయ్య.భాస్కర్ రెడ్డి. శీను. నాగేశ్వరరావు.బాలాజీ.వెంకటమ్మ. మాజీ మండల రైతు బంధు సభ్యులు పద్మారావు. మాజీ సొసైటీ అధ్యక్షుడు నారపరెడ్డి.గ్రామ రైతులు పుల్లయ్య. వెంకటేశ్వర్లు. బజార్ రెడ్డి జోగయ్య. సామేలు.అఖిల్. జ్ఞాన రత్నం.యాదగిరి. వెంకటేశ్వర్లు. గ్రామ కార్యదర్శి సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ తిప్పాపూర్ పార్క్‌లో నిర్లక్ష్యం

### -ప్రజల విశ్రాంతి ప్రదేశం పశువుల నిలయంగా మారింది

వేములవాడ రూరల్ సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర) : వేములవాడ తిప్పాపూర్ పార్క్‌లో ప్రజలు విశ్రాంతి తీసుకోవడానికి, నడక కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశం ప్రస్తుతం నిర్లక్ష్యం బారిన పడింది. అందమైన వాతావరణం ఉండాల్సిన ఈ పార్క్‌లో ఇప్పుడు పశువులను కట్టేయడం పార్క్‌కు వచ్చేవారిలో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది.
బర్రెను తాడుతో కట్టి ఉంచడమే కాకుండా ఆ తాడుకే కేబుల్ వైర్ చుట్టుకోని వుండటం పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మార్చింది. పశువుల కదలికలతో పచ్చిక, మొక్కలు నాశనం అవుతుండటం, ప్రజల కోసం నిర్మించబడిన ఈ పార్క్ స్థలం ఇప్పుడు పశువుల నిలయంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పార్క్‌లో పశువులను కట్టకూడదనే నిబంధనలను అమలు చేయాలి. ప్రమాదకరమైన కేబుల్ వైర్లను వెంటనే తొలగించాలి. పార్క్‌ను శుభ్రత, భద్రతతో తిరిగి ప్రజల వినియోగానికి అనువుగా మార్చాలి. పార్క్‌కు వచ్చేవారు సంబంధిత మున్సిపల్ అధికారులని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# స్వచ్ఛతే మన మన నిదానం ఆరోగ్యమే మన ప్రధానం - ప్రభుత్వ విప్, బీర్ల అయిలయ్య

జనగామ, సెప్టెంబర్ 17 (విజయక్రాంతి) : బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా విచ్చేయగా.. ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్న లోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పూలబొకే ను అందించి ఘన స్వాగతం పలికిన అనంతరం.. పోలీస్ అధికారుల నుండి ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య జాతీయ జెండా ను ఆవిష్కరించిన పిమ్మట, ముఖ్య అతిధి తో పాటు ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్న లోమ్, డీసీపీ,జడ్పీ సీఈఓ మాధురి షా, ఆర్డీవో అమర వీరుల స్తూపనికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య జిల్లా లోని వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి సందేశం ద్వారా వివరించారు. వేడుకల అనంతరం.. ఈరోజు నుండి అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛోత్సవ్ పక్షోత్సవాలను పురస్కరించుకొని.. స్వచ్ఛతా హి సేవ 2025 లో భాగంగా, కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ఎమ్మెల్యే, ఆలేరు బీర్ల అయిలయ్య, ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్న లోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ సెల్ఫీ ఫోటో లు దిగి... స్వచ్ఛతాయే మన నినాదం... ఆరోగ్యమే అన్నింటి కన్నా ప్రధానమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివ రాజ్ యాదవ్, వివిధ శాఖల అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.



# సిపిఐ(ఎం)నాయకురాలురాజక్క(గోళ్ళ రాజమ్మ) మృతి

### పార్టీకేంద్రకమిటీసభ్యులుతమ్మినేని.నున్నానివాళి

నేలకొండపల్లి సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర ప్రతినిధి : నేలకొండపల్లి పట్టణ సిపిఐ(ఎం) సీనియర్ నాయకురాలు రాజక్క( గోళ్ళ రాజమ్మ 68) బుధవారం తెల్లవారుజామున మరణించారు.ఆమె గత కొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు భర్త గోళ్ళ కృష్ణమూర్తి, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. రాజక్క మరణ వార్త తెలుసుకున్న పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ అందరి చేత రాజక్క అంటూ ఆప్యాయంగా పిలిపించుకున్న రాజమ్మ ఆకస్మికంగా మరణించడం బాధాకరమన్నారు. రాజక్క ఎర్రజెండా కోసం నిత్యం పరితపించేదని, ఎక్కడ పార్టీ మీటింగ్ జరిగిన ఎర్ర చీర ధరించి ఉత్సాహంగా ముందు నడిచేదన్నారు. ఎప్పుడు చూసినా నవ్వుతూ ఉత్సాహంగా కనిపిస్తూ అందరినీ ఆప్యాయంగా పలకరించేదన్నారు. ప్రతి ఒక్కరి తలలో నాలుకలా మెదులుతూ తోబుట్టువుల భావించే రాజక్క తన చివరి శ్వాస వరకు పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. నేడు ఆమె మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు. ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా నాయకురాలు బండి



పద్మ, గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె. వి. రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, కొత్త రమేష్, రచ్చ నరసింహారావు, బొడ్డు మధు, బెల్లం లక్ష్మి, దండా సూర్యనారాయణ, రావెళ్ళ సుదర్శన్ రావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మండదపు మురళీకృష్ణ, ఎడవల్లి సైదమ్మ, మున్నంగి లక్ష్మి, గంజికుంట్ల వెంకటయ్య, మన్నె లింగారావు, పీర్లెస్ చారి, శాఖ సెక్రెటరీలు కూచిపూడి శ్రీదేవి, కె.వి చారి, మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, మాజీ ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, వ్యాపార ప్రముఖులు గెల్లా జగన్ మోహన్ రావు, గూడవల్లి రామ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆకస్మిక తనిఖీలో మిర్యాలగూడ మండల పరిధిలోని తడకమల్ల గ్రామం నుండి అక్రమంగా ఎటువంటి వేబిల్ కానీ, పర్మిషన్ కానీ లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. ఈ విధంగా అక్రమ కార్యకలాపాలలో పాల్గొనకూడదని, భవిష్యత్తులో నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు. సహజ వనరులను సంరక్షించడంలో ప్రజలు సహకరించి, ఇలాంటి కార్యకలాపాలను అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి తనిఖీలో డీఎస్పీ రాజశేఖర్ రాజు, తహసీల్దార్, రూరల్ సీఐ, యస్ఐ పాల్గొనడం జరిగింది.



# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



గాదిగూడ, సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర ): భారత సమాఖ్యలో తెలంగాణ విలీనమైన సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా బుధవారం ఉమ్మడి గాదిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పార్టీ కార్యాలయాల్లో జాతీయ పథకాన్ని ఎగురవేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు సమైక్యత దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు.

# మళ్లీ మొదలైన 'మట్టి దందా'

**.. దెబ్బతింటున్న రోడ్డు**

**.. పట్టించుకోని అధికారులు**



స్టేషన్ ఘన్ పూర్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం తాటికొండ శివారు గిద్ద బండ తండా ఏనె నుండి అక్రమ మట్టి తరలింపు (మట్టి దందా) మళ్లీ మొదలయ్యింది. గిద్ద బండ తండా ఏనె నుండి గత రెండు మూడు రోజులుగా కొత్తపల్లికి రాత్రి వేళల్లో మట్టిని తరలిస్తున్నారని దీంతో తాటికొండ-కొత్తపల్లి గ్రామాల మధ్య రోడ్డు దెబ్బతింటుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత మొదలయ్యే మట్టి తరలింపు తెల్లవారుజాము వరకు భారీ వాహనాల (టిప్పర్ల) ద్వారా కొత్తపల్లిలోని వ్యవసాయ భూమిలోకి ఈ మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. హిటాచితో ఏనే మట్టిని తోడి టిప్పర్ల ద్వారా అర్ధరాత్రి తరలిస్తున్నారు. మట్టి తరలింపుకు రెవిన్యూ, పోలీసు శాఖల నుంచి అనుమతులు ఉన్నాయా ? లేక రాజకీయ నాయకుల అండతో మట్టి తరలింపు జరుగుతుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. భారీ వాహనాలతో మట్టిని తరలించడం వల్ల రోడ్డు గుంతలు పడి వాహనాలు నడవ వీలు లేకుండా మారుతుందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క రైతు కోసం 4 గ్రామాలకు పనికి వచ్చే బీటీ రోడ్డు దెబ్బతింటుందని విషయాన్ని గుర్తించి అధికారులు, రాజకీయ నాయకులు అక్రమంగా సాగుతున్న మట్టి రవాణా అడ్డుకట్ట వేయవలెను కొత్తపల్లి, తాటికొండ గ్రామస్తులతో పాటు ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు కోరుతున్నారు.

## ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

స్టేషన్ ఘన్ పూర్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి, స్టేషన్ ఘన్ పూర్ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని శివునిపల్లి మాజీ సర్పంచ్ బూర్ల విష్ణు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాడపాక ప్రదీప్, బిజెవైయం రాష్ట్ర నాయకులు కొలనుపాక శరత్ కుమార్, బిజెపి జిల్లా



నాయకులు డాక్టర్ వంగ వేణు, బిజెపి నాయకులు రాజ్ కుమార్, వెంకటేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ పెద్ద చెరువులో అక్రమ విల్లాలు- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

మేడ్చల్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): మేడ్చల్ గ్రామంలోని సర్వే నంబర్లు 879, 881 పరిధిలో ఉన్న పెద్ద చెరువు పూర్తి ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టిఎల్), బఫర్ జోన్‌లో భారీ స్థాయిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానిక నాయకులు ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. చెరువులోనే విల్లాల నిర్మాణాలు సాగుతున్నా మున్సిపల్, సాగునీటి, రెవెన్యూ శాఖలు కనీసం పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. వారి తెలిపిన వివరాల ప్రకారం, శ్రేయస్ లైఫ్ స్పేసెస్ కన్స్ట్రక్షన్ కంపెనీకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ అభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండిఏ) ప్రొసీడింగ్స్ నంబర్ 1064/మేడ్చల్/ప్రణాళిక/హెచ్ఎండిఏ/2022 ద్వారా 24.31 ఎకరాల్లో విల్లాల నిర్మాణానికి అనుమతులు జారీ చేసింది. అయితే చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో మాన్యువల్ అనుమతులు ఎలా ఇచ్చారని వారు ప్రశ్నించారు. సాగునీటి అధికారులు కూడా నిర్మాణాలకు 'అనుమతి పత్రాలు' ఇచ్చిన వెనుక రాజకీయ ప్రభావమే ఉందని, భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు దాదాపు వంద కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు పెట్టారని వారు ఆరోపించారు. ఇప్పటికే చెరువులో ముప్పైకి పైగా విల్లాలు నిర్మాణ దశలో ఉండగా, ఫిర్యాదులు చేసినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర



అసంతృప్తి కలిగించిందని నేతలు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు చేసి, చెరువు రక్షణకు చర్యలు తీసుకోవాలని, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేల పెట్టుబడులపై విచారణ జరిపి, హెచ్ఎండిఏ, రెవెన్యూ, సాగునీటి అధికారులపై విజిలెన్స్ దర్యాప్తు జరపాలని వారు డిమాండ్ చేశారు. అలాగే శ్రేయస్ లైఫ్ స్పేసెస్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి, అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలని కోరారు. ఈ మేరకు వారు మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, పి.బి. శ్రీనివాస్, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెంగిచెర్ల-చర్లపల్లి రోడ్డు పనులకు శుభారంభం

**మాజీ మేయర్ అజయ్ యాదవ్ చొరవతో ముందుకు సాగనున్న పనులు**

**గత పాలకుల నిర్లక్ష్యం -కాంగ్రెస్ తో కొత్త ఊపు**

**రోడ్డు పనుల పరిశీలించిన హెచ్ఆర్డీసీఎల్ అధికారులు,మాజీ మేయర్,నాయకులు**

బోడుప్పల్,సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): చెంగిచెర్ల%-%చర్లపల్లి ప్రధాన రహదారిపై అసంపూర్తిగా వదిలేసిన రోడ్డుపనులు త్వరలోనే పునఃప్రారంభం కానున్నాయని బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ వెల్లడించారు. బుధవారం హెచ్ఆర్డీసీఎల్ అధికారులు,మాజీ మేయర్ అజయ్ యాదవ్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి రోడ్డును ప్రత్యక్షంగా పరిశీలించారు. గుంతలు, మధ్యలో నిలిచిపోయిన లేయింగ్ పనులను గమనించి అవసరమైన నివేదికను సిద్ధం చేశారు.మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ చొరవతో పనులకు స్పందన వచ్చిందన్నారు.అనంతరం అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల చెంగిచెర్ల%-%చర్లపల్లి రోడ్డు పనులు మధ్యలోనే ఆగిపోయాయన్నారు. రోడ్డు కేవలం రెండు ప్రాంతాలను మాత్రమే కాకుండా, మల్కాజిగిరి, బోడుప్పల్, కాప్రా ప్రాంతాలకూ అనుసంధానం కల్పించే ప్రధాన మార్గమని,ఈ రహదారి పనులు పూర్తవడం వల్ల వాణిజ్యం, రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు.ఉద్యోగస్తులకు, విద్యార్థుల రాకపోకలు సులభం అవుతాయన్నారు. త్వరలోనే పనులు పూర్తవుతాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ మాజీ



సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్, నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు...

ప్రజల ఆనందం.....

రోడ్డు పనులు మళ్లీ ప్రారంభం కానున్నాయన్న వార్త వినగానే స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. "ఎన్నేళ్లుగా గుంతల రహదారిపై ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పుడు పనులు నిజంగా పూర్తయితే మాకు ఉపశమనం లభిస్తుంది" అని చెంగిచెర్ల ప్రాంతానికి చెందిన వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బాచుపల్లి సర్వే నెంబర్ 454లో ఆక్రమణ వివాదం

## - అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం, కఠిన చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్

బాచుపల్లి, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర)బీ పెద్ద చెరువు కట్ట వెనుక ఉన్న ప్రభుత్వ భూమి (సర్వే నెంబర్ 454) సుమారు 400 గజాలను ఆకృతి కన్స్ట్రక్షన్ ఆక్రమించుకుని సిమెంట్ రోడ్డు వేసుకున్న సంఘటన పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. ప్రభుత్వ భూమి రక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహించారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

తప్పుడు రిపోర్టులతో ఆక్రమణలకు మార్గం?

స్థానికుల సమాచారం ప్రకారం, ఆకృతి కన్స్ట్రక్షన్ తమ ప్రాజెక్ట్‌కు అప్రోచ్ రోడ్డు కల్పించుకోవడానికై ప్రభుత్వ భూమిని ఉపయోగించుకోవాలని పలు సార్లు ప్రయత్నించింది. గతంలో కలెక్టర్, ఎమ్మార్వోకు కూడా వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. అయితే మున్సిపల్ కమిషనర్, హెచ్ఎండీఏ అధికారులు తప్పుడు రిపోర్టులు ఇస్తూ ఆకృతికి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

రోడ్డు కోసం ప్రభుత్వ భూమి వినియోగం

గత వారం రోజులుగా ఆకృతి కన్స్ట్రక్షన్ 400 గజాల ప్రభుత్వ భూమిని మట్టితో లెవలింగ్ చేసి సిమెంట్ రోడ్డు వేసుకోవడం జరిగింది. అంతేకాకుండా, ప్రభుత్వ భూమి అని గుర్తింపు కోసం గతంలో ఏర్పాటు చేసిన బోర్డును తొలగించి, అక్కడ మొక్కలు నాటిన ఘటన చోటుచేసుకుంది. దీనిపై స్థానికులు , ప్రజా ప్రతినిధులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఆకుల సతీష్ ఆగ్రహం

ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ–

%"ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు తప్పుడు రిపోర్టులు ఇస్తూ ఆక్రమణదారులకు మద్దతు ఇస్తున్నారు అని అన్నారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, ప్రత్యక్షంగా మాఫియాకు వత్తాసు పలకడమే అవుతుందని తెలిపారు. ఆకృతి కన్స్ట్రక్షన్ ప్రభుత్వ భూమి బోర్డును తొలగించి సిమెంట్ రోడ్డు వేసుకోవడం అత్యంత దారుణం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన డిమాండ్ చేస్తూ –

ఆకృతి కన్స్ట్రక్షన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు.

400 గజాల్లో మట్టితో లెవలింగ్ చేసిన భూమిని మళ్లీ పాత స్థితికి ప్రభుత్వం తెచ్చుకోవాలన్నారు. ప్రభుత్వ భూమి బోర్డును తిరిగి అదే స్థలంలో ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ భూమిని కాపాడ్డానికి వెంటనే ఫెన్సింగ్ వేసి రాకపోకలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ప్రజల ఆవేదన

ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ %-% "మేము పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా తప్పుడు రిపోర్టులు ఇస్తూ ఆక్రమణదారులకే సహాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల ఆస్తి అయిన ప్రభుత్వ భూమి రక్షణలో ఈ నిర్లక్ష్యం అంగీకారయోగ్యం కాదని అన్నారు. ఇక మౌనం వహించమని అవసరమైతే ఉద్యమానికి సిద్ధం అవుతాం" అని హెచ్చరించారు.

తక్షణ చర్య అవసరం

ప్రభుత్వ భూములు చెరువులు కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు వెంటనే స్పందించకపోతే పరిస్థితి మరింత క్లిష్టం అవుతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రజల ఫిర్యాదుల ఆధారంగా ఈ భూమిని తిరిగి స్వాధీనంలోకి తెచ్చి, పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆకుల సతీష్ బృందం బుధవారం బాచుపల్లి ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఆకృతి కన్స్ట్రక్షన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ బృందం ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



## ప్రజాస్వామ్య పునాదులు బలపడితేనే సుస్థిర అభివృద్ధి

– చేవెళ్లలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

చేవెళ్ల,సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): ప్రజాస్వామ్య పునాదులు బలపడితేనే సుస్థిర అభివృద్ధి అని మున్సిపల్ కమిషనర్ వెంకటేశం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రజా పాలనకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ప్రజా పాలన అంటే కేవలం ప్రభుత్వ పాలన మాత్రమే కాదు, ప్రతి పౌరుడు నిర్ణయాల ప్రక్రియలో భాగస్వామి కావడమే అసలైన ప్రజాస్వామ్యం అని తెలిపారు. పౌరుల అవసరాలు, అభిప్రాయాలు తెలుసుకుని నిర్ణయాలు తీసుకోవడం, వాటిని సమర్థంగా అమలు చేయడం ద్వారా సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హుడికి చేరేలా చూడడం ప్రజా పాలన యొక్క ముఖ్య లక్ష్యమని గుర్తు చేశారు. ఈ వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య విలువలను కాపాడటం మన అందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం...

### కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతకావిష్కరణ




బోడుప్పల్,సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం బోడుప్పల్ నగర పాలక కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎ. శైలజా ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎస్. పంకజ జాతీయ పతకావిష్కరించి జెండాకు వందనం చేశారు.అనంతరం అధికారులు పర్యావరణ పరిరక్షణ,శుభ్రత,ప్రజా సేవల మెరుగుదలకు ప్రతిజ్ఞ చేశారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ

ప్రజా పాలన అంటే ప్రజల అవసరాలు, సమస్యలు అర్థం చేసుకొని సమయానుకూలంగా పరిష్కరించడమే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇలాంటి దినోత్సవాలు ప్రజా పాలనలో పారదర్శకతకు, సమర్థతకు గుర్తింపుగా నిలుస్తాయని పేర్కొన్నారు.అధికారులందరూ ప్రజా పాలనలో బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజలకు చేరువ కావాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్ సుందర్ రావు,మేనేజర్ ప్రవీణ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ బి.ఎన్.రెడ్డి,వార్డ్ ఆఫీసర్స్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జహీరాబాద్‌లో ప్రధాని జన్మదిన వేడుక

**- మెగా రక్తదాన శిబిరం**

**- పాల్గొన్న మాజీ ఎంపీ బీబీ పాటిల్**

జహీరాబాద్ సెప్టెంబర్ 17 (విజన్ఆంధ్ర) : భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ అసెంబ్లీ ఆధ్వర్యంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ అధ్యక్షతన, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం పురస్కరించుకుని బుధవారం జహీరాబాద్ పట్టణంలోని డిసిఎంఎస్ కాంప్లెక్స్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ మాట్లాడుతూ"మన దేశ ప్రధాని పేదరిక కుటుంబంలో పుట్టి దేశానికి ప్రధానిగా అవ్వడం విశేషం. 75 ఏళ్ల పూర్తి అయినా ఆయన రోజుకు 18 గంటలు దేశ సేవలో గడుపుతున్నారు. ప్రపంచంలో అగ్ర నాయకునిగా ఎదిగి, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఆర్థికరంగంలో భారత్ మూడో స్థానానికి చేరుకోవడం, రక్షణ రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదగడం మోడీ నాయకత్వ ఫలితం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, జనార్ధన్ రెడ్డి, అశోక్ బెల్కేరి, శివాజీ పాటిల్, శ్రీనివాస్ గుప్తా, బక్కయ్య గుప్తా, ప్రశాంత్ పాటిల్, వివిధ మండల అధ్యక్షులు వైద్యనాథ్, మల్లేష్, రమేష్ రెడ్డి, బొగ్గుల సంతోష్, అరుణ్, విశ్వనాథ్ యాదవ్, విశ్వనాథ్ స్వామి, నిలవలం జగన్, నాయకులు శివ, శ్రావణ్, అర్చన శారద, రమేష్, రామ్ శెట్టి, వెంకట్, జగదీష్, శ్రీకాంత్, నర్సింలు, నాగరాజ్, శ్రీధర్, సుదర్శన్ రెడ్డి, ఏక్ నాథ్, వేణు కడిగే, విష్ణు సునార్, శ్రీను, శ్రీనివాస్, సోమ అనిల్, నరేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



## టీకాల నిల్వ కేంద్రాన్ని, రికార్డులను పరిశీలించిన జిల్లా వాక్సిన్ మేనేజర్



కల్లూరు,సెప్టెంబర్17(విజన్ ఆంధ్ర) : మండలంలోని కల్లూరు,బత్తులపల్లి, చెన్నూరు గ్రామాలలో నిర్వహించిన టీకా కార్యక్రమంను,టీకాల నిల్వ కేంద్రాన్ని, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగుసూచనలు చేసిన జిల్లా వాక్సిన్ మేనేజర్ సి. హెచ్. వి. రమణ. అర్హులైన గర్భిణీలను,చిన్నారులను గుర్తించి సరైన సమయంలో సక్రమంగా టీకాలు వేస్తూ నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని అదేవిధంగా 17.09.25 నుండి 02.10.25 వరకు నిర్వహించే స్వస్థ నారి స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో కూడా డ్రాపౌట్స్, లెఫ్టవుట్స్ గుర్తించి టీకాలు వేసి యూ విన్ పోర్టల్లో నమోదు చేయాలనీ అదేవిధంగా మహిళా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని దీనిపై వైద్యాధికారులు డాక్టర్ నవ్యకాంత్, డాక్టర్ తబుసుమ్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ.రాణి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయ హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్,హెచ్.ఈ.ఓ. టీ.వీ. సత్యనారాయణ, ఫార్మసిస్ట్ నవీన్ కిరణ్,ల్యాబ్ టెక్నిషన్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ

బాన్సువాడ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర). బిజెపి కార్యకర్తల కుటుంబాలను బుధవారం పరామర్శించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ. బాన్సువాడ నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి, గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త తండ్రి బండపల్లి రాములు, ఇటీవల మృతి చెందడంతో, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అనంతరం కంశేట్ పల్లి, గ్రామానికి చెందిన మంగలి రఘు కొన్ని రోజుల క్రితం మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడుతూ. తండ్రి మరణించడం, వల్ల అధైర్య పడవద్దని మీకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అలాగే మీ కుటుంబ సభ్యులకు బిజెపి పార్టీ ఎల్లప్పుడు, అందుబాటులో ఉంటుందని బాధిత కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి బీజేపీ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీ నారాయణ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, బీజేపీ కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ శంకర్, నాగరాజు, దత్తాత్రి, లక్ష్మణ్, రాంగోపాల్ రెడ్డి, రవికాంత్ అశ్విన్, విశాల్, జాల్ల సాయిలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ చేతుల మీదుగా సర్టిఫికేట్ అందుకున్న భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17: (విజన్ ఆంధ్ర) : భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదానానికి గుర్తింపుగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ చేతుల మీదుగా సర్టిఫికేట్ అందుకోవడం ఆయనకు విశిష్టమైన ఘట్టంగా నిలిచింది. ముందుగా పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రక్తదానంలో భాగస్వాములు అయ్యారు.

## కోనాపూర్ లో పల్లె దావఖానా వైద్య శిబిరం

బాన్సువాడ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర). కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలో పల్లె దవఖానలో స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ ఆధ్వర్యంలో కోనాపూర్ పల్లె దవఖానాలో బుధవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పల్లె దవకాన డాక్టర్ మానస మాట్లాడుతూ. మహిళలు ఆరోగ్యంగా ఉ ంటేనే మన కుటుంబము గ్రామము సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్యమైన తల్లి ఆరోగ్యమైన పిల్లలు అనే కార్యక్రమం లో భాగంగా ప్రతి మహిళకు అవగాహన కల్పించి చైతన్య వంతం తీసుకొస్తామని డాక్టర్ మానస అన్నారు. అలాగే మహిళలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా తీర్చిదిద్దుతా మని ఆమె అన్నారు. పల్లె దావకానకు వచ్చిన 60 మంది పేషెంట్లకు బీపీ చెక్ అప్స్, షుగర్ టెస్టు, చేసి వివిధ సమస్యలు వున్న వారికి తగిన మందులు మెడిసిన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పల్లె దవాఖాన డాక్టర్ మానస, ఏఎన్ఎం సునీత, మంజుల, గ్రామ పంచాయతీ సెక్రటరీ భరత్, గ్రామ మాజీ సర్పంచ్ వెంకట రమణారావు దేశ్ముఖ్, ఎంపీటీసీ జట్టి హన్మాండ్లు, ఆశ వర్కర్లు పల్లవి, అనురాధ, సత్యవ్వ, కవిత తదితరులు పాల్గొన్నారు.



# మోడీ జన్మదిన సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 17: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ విశ్వాస్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి హాజరయ్యారు. కేక్ కట్ చేసి ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో జేఎస్ఆర్ , బత్తుల శంకర్ బాబుతో పాటు 103 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను బత్తుల శంకర్ బాబు ఎగురవేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్లడ్ బ్యాంక్ అనంతరం నిర్వాహకులకు జేఎస్ఆర్ శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా దేశం పురోగమిస్తోందని తెలిపారు. దేశంలో అనేక విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టి, ప్రపంచం దృష్టిని భారత దేశం వైపు మలిచిన యుగపురుషుడు నరేంద్ర మోదీని



కొనియాడారు. శత్రు దేశం మన అమాయకమైన ప్రజలను బలితీసుకుంటే,మోదీ నేతృత్వంలో ఆపరేషన్ సింధూర్ తో మన సైనికుల ధైర్య సాహసాలతో శత్రు దేశానికి ముచ్చమటలు పట్టించి, ఉగ్రవాదులను ఏరిపారేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాచర్ల కుమారస్వామి, గోళ్లపెల్లి వీరాచారి, అన్నాడి దినేష్ రెడ్డి, వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్,గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ,అకోజు అరుణ్ కుమార్, వడ్డెపల్లి లక్ష్మయ్య,తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, జంగపల్లి శ్రీనివాస్, ఆశాడపు శ్రీనివాస్, రైనా నాయక్,నాయకులు, కార్యకర్తలు,రక్తదాతలు పాల్గొన్నారు.



## జీడిమెట్లలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

జీడిమెట్ల, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132వ డివిజన్ పరిధిలోని అయోధ్యనగర్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరుల త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, నాయకులు నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, ప్రభాకర్ రెడ్డి, పోల గంగాధర్, పాపయ్యదొర, పద్మారెడ్డి, అంజయ్య, వీరేశం, శ్రవణ్ బోస్, మహేష్, వెంకట్, క్రాంతి, మహేందర్, శ్రవణ్, మూర్తి, శివ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ సింహారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల దీక్ష, పోరాటం, త్యాగాల ఫలితంగానే ఈ రోజు ప్రజలు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలతో జీవిస్తున్నారని గుర్తుచేశారు. యువతలో దేశభక్తి, జాతిప్రేమ పెంపొందేలా ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఆయన అన్నారు.

## చేవెళ్ల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవాలయంలో ప్రధాని మోడీకి ప్రత్యేక అర్చన



చేవెళ్ల,సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని చేవెళ్లలో ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చేవెళ్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక అర్చన చేయించడం జరిగింది. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ ఆరోగ్యంగా చిరకాలం దేశానికి సేవలు అందిస్తూ దేశాన్ని మరింత అభివృద్ధి మార్గంలో నడిపించాలని ఆకాంక్షించారు. మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు.. ఇలాంటి మహానేత పుట్టిన రోజు సందర్భంగా దేవుడి ఆశీస్సులు కోరుకుంటూ ఈ పూజలు నిర్వహించామని తెలిపారు. మోడీ సుదీర్ఘాయుష్షు, దేశాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, చేగూరి ప్రవీణ్ రెడ్డి, మధుకర్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, జై శంకర్, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, వెంకటేష్ పాగ, పీసరి మహేందర్, సంజీవ రెడ్డి, వడ్డే గని, బందారి చంద్రశేఖర్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, జై సింహారెడ్డి, నల్ల నవీన్, రాకేష్, కరుణాకర్, హర్షిత్, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వపాఠశాలలపైనమ్మకంకలిగించినజీవ శాస్త్రం ఉపాధ్యాయురాలు పాలకుర్తి మహేశ్వరి

నేలకొండపల్లి సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలపై సమాజానికి నమ్మకం కలిగే విధంగా నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం హై స్కూల్ ఉపాధ్యాయురాలు పాలకుర్తి మహేశ్వరి. తమ కుమారుని ప్రైవేటు పాఠశాలలో చదివించకుండా తాము ఉపాధ్యాయురాలుగా ఉన్న పాఠశాలలోనే చేర్పించి గవర్నమెంట్ పాఠశాలలపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించారు. గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్య నాణ్యత అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి తల్లిదండ్రులలో నమ్మకం పెంపొందించడానికి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. చాలా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు, ఏ వన్ ఆధారిత అభ్యాస సాధనాలు,మధ్యాహ్న భోజనం.



కొత్తగా నిర్మించిన పాఠశాల భవనాలున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫై అయిన ఉపాధ్యాయులు ఉంటారు నాణ్యమైన విద్య అందుతుందని అందుకే మంగేశ్వరితన కుమారుడు వర్షిత్ 5 తరగతి వరకు ప్రైవేటు పాఠశాలలో చదువుకున్నా. బ్యాగ్ బరువు, ఒత్తిడి పెరగడంతో గమనించిన మంగేశ్వరి తన కుమారుడు వర్షిత్ ని తాను పని చేసే చోటే చేర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎంనరేందర్ ఉపాధ్యాయురాలు మంగేశ్వరిని ప్రత్యేకంగా అభినందించారు అభినందించారు.

## ఘనంగా హిందీ దినోత్సవం

విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 17 భీమదేవరపల్లి : మండల కేంద్రంలోని ముల్కనూర్ బాలికల ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో బుధవారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ అధ్యాపకురాలు ఇందిరా హిందీ భాష యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు హిందీ భాషపై కవిత్వాలు చదివి ఆకట్టుకున్నారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా, జిల్లా అధ్యక్షులు అలీ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. హిందీ భాష ఔన్నత్యం గురించి వివరించి, విద్యార్థులు



హిందీ అభ్యసనంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీత రాణి, ఉపాధ్యాయులు ఖాదర్ పాల్గొన్నారు.

## భారతీయజనతాపార్టీఆధ్వర్యంలో నేలకొండపల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోవత్సవం



నేలకొండపల్లి సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర ప్రతినిధి నెలకొండపల్లి బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాపాగర్తి సుధాకర్ మాట్లాడుతూ హైదరాబాదు సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ అలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారని సుధాకర్ చెప్పారు. దీన్నే తెలంగాణ విమోచనోద్యమంగా పిలుస్తారని, రెండు వందల సంవత్సరాల దోపిడి, అణిచివేతకు నల్లజై ఏడు సంవత్సరాల తిరుగుబాటు, సాయుధ పోరాటం ఒక దశ మాత్రమే నని ఆయన చెప్పారు. వివిధ సంఘాల, పార్టీల, ప్రజాస్వామికవాదుల, రచయితలు, ప్రజల సంఘటిత పోరాటమది. హైదరాబాదు సంస్థానంలో ప్రస్తుత తెలంగాణాతో పాటు మరాఠ్వాడ (మహారాష్ట్ర), బీదర్ (కర్ణాటక) ప్రాంతాలు ఉండేవి వని .3 భాషా ప్రాంతాలకు చెందిన మొత్తం 16 జిల్లాలకు గాను 8 జిల్లాలు తెలంగాణా ప్రాంతానికి చెందినవి కాగా, మరాఠా, కన్నడ ప్రాంతాలకు చెందినవి8 జిల్లాలుండేవని. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా నిజాం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లేకపోవడాన్ని ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేకపోయారని. దేశమంతటా స్వాతంత్ర్యోత్సవాలతో ప్రజలు ఆనందంతో గడుపు తున్నా నిజాం సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో కూరుకుపోయారని సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు , హైదరాబాదు రాజ్యాన్ని పాలిస్తున్న ఏడవ నిజామ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ రాజ్యాన్ని సొంతం చేసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ రజాకార్లను ఉసిగొల్పాడని. నిజాంకు అండగా ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు గ్రామాలపైపడి దోపిడిచేయడం, ఇండ్లు తగలబెట్టడం నానా అరాచకాలు సృష్టించి ప్రజల నుండి బలవంతంగా వసూలుచేసుకున్న సొమ్ముతో విలాసాలు, జల్సాలు, భోగభాగ్యాలు చేసుకొనేవారని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో నే పోరాటాలు ఉధృతమయాని గుర్తు చేశారు మొదట నల్గొండ జిల్లాలో ప్రారంభమైన ఉద్యమం శరవేగంగా నైజాం సంస్థానం అంతటా విస్తరించింది. షోయబుల్లాఖాన్, తదితర తెలంగాణ సాయుధ పోరాటయోధులు, వారికి స్ఫూర్తినిచ్చే కవులు, రచయితలు మూలంగా 1948లో ఉధృత రూపం దాల్చి చివరికి భారత ప్రభుత్వం సైనిక చర్యతో నైజాం సంస్థానాన్ని స్వస్తి పలకడం జరిగిందన్నారు. తద్వారా సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం బీజేపీ పార్టీ జరుపుకోవడం జరుగుతుందని ఆయన కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, సీనియర్ నాయకు డు భువనాసి దుర్గారావు, గెల్లా చక్రపాణి, షేక్ షర్ఫుద్దీన్ ప్రధాన కార్యదర్శులు మల్లె గోవింద రావు,బాజా రామకృష్ణ ,మండల నాయకులు సూరెపల్లి జ్ఞాన రత్నం,సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ , పిట్టల సూరిబాబు , కొండా హర్ష వర్ధన్, కందరబోయిన గోపీ, గెల్లా నాగసాయి, కళ్యాణం నాగేశ్వర్ రావు , మూడు రమేష్, తేజవత్ నాగరాజు , దేశబోయిన వేణుబాబు, వీరు నాయక్, కాలంగి వెంకటేశ్వర్లు, బాణోతు శ్రీనివాసరావు, అల్లి భూలక్ష్మి పార్టీ నాయకులు ,కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా ప్రధానమంత్రి మోదీ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో ధర్మం కోసం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న విశ్వ గురువు అయినటువంటి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రసాద్ రెడ్డి సీనియర్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు ఎలేందర్ కోశాధికారి నాగరాజుగౌడ్ నాయకులు పత్తి స్వామి గంట అశోక్ రాజేందర్ రెడ్డి సర్వోత్తం డాక్టర్ సత్యనారాయణ కిషన్ రావు శ్రీనివాస్ శ్రీనివాస్ చారి నర్సింలు దేవరాజ్ పూల్య నాయక్ చంద్రం బాలయ్య దేవేందర్ యాదవ్ దేవేందర్ నాయక్ శ్రీనివాస్ రాజు లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



మిర్యాలగూడ, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యం అంటే మన తెలంగాణ భారత సమాఖ్యలో విలీనమైంది. ఈ రోజును మన తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ, బ్లాక్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, గ్రామ శాఖ, %చీూఖ×, ×చీఖజ% నాయకులు, కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యేలు

గద్వాల సెప్టెంబర్ 17(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో నందు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ బియం సంతోష్, జిల్లా ఎస్పీ తోట శ్రీనివాసరావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ , స్థానిక సంస్థల కలెక్టర్ నర్సింగ్ రావు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, విశ్వకర్మ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

మహాదేవపూర్, సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో భారతదేశ బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు బస్ స్టాండ్ ఆవరణలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది, అలాగే మహాదేవపూర్ ప్రభుత్వ సామాజిక హాస్పిటల్ లో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ విద్యావతి మేడంతో కలిసి రోగులకు పండ్ల పంపిణి కార్యక్రమం చేశారు, అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ 74 ఎళ్ళను పూర్తిచేసుకొని 75 వసంతంలోకి అడుగుపెడుతున్నారని, మోదీ 2001 నుండి 2014 వరకు 13 ఏళు గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, 2014 నుండి ఇప్పటి వరకు వరుసగా 11 ఏళ్లుగా భారతదేశ ప్రధానమంత్రిగా పనిచేసారని,అలాగే భారతదేశానికి ఎక్కువ కాలం పనిచేసిన రెండో ప్రధానమంత్రిగా అయన ఎన్నో ఘనతలు సాధించారాని,2024 లో మూడో సారి దేశానికీ నాయకత్వం వహించడం భారతదేశ ప్రజల అదృష్టమని,ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలెన్నో క్షీనిస్తున్న సమయంలో, దేశానికీ ప్రధానిగా పటిష్టమైన నాయకత్వం వహిస్తున్నాడని, దృడమైన స్థూల ఆర్థిక



మూలదారాలతో భారత్ ప్రపంచంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ గా కొనసాగుతుందని, మోదీ ఆయురారోగ్యాలతో దేశాన్ని ఇలాగే ముందుకు నడపాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్,మండల ప్రధాన కార్యదర్శులు బల్ల శ్రావణ్ కుమార్, లింగంపల్లి వంశీదర్ రావు, కోశాధికారి ఉదారి పూర్ణచేందర్, కార్యదర్శి సంతోష్,కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు ఓడేటి బాలిరెడ్డి, మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగేలా వెంకటేష్, కొక్కు రాకేష్,పోత మనోజ్,పోచం,సంజయ్, సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు,

# తెలంగాణ విద్యా విధానం దేశానికి దిక్సూచి

తెలంగాణ విద్యా విధానం నివేదిక రూపకల్పనపై తెలంగాణ సెక్రటేరియట్లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో విద్యా రంగాన్ని సమూల ప్రక్షాళన చేయాలని తాము నిర్ణయించుకున్నట్లు సీఎం తెలిపారు. గతంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు భూముల పంపకం... నిధుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టేవని... ఇప్పుడు పంపకానికి భూములు, తగినన్ని నిధులు లేవన్నారు. ఇప్పుడు పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరో ఆయుధం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా రంగం ప్రాధాన్యతను గుర్తించినందునే ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ దేశంలో విశ్వ విద్యాలయాలు, ఐఐటీలు వంటి ఉన్నత విద్యా సంస్థలను స్థాపించారని గుర్తు చేశారు. మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా ఉన్న కాలంలో ఉద్యోగావకాశాలకు అనేక పరిమితులు ఉన్నాయని సీఎం అన్నారు. సరళీకృత ఆర్థిక వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు భారీగా పెరిగినప్పటికీ విద్యాప్రమాణాలు ఆస్థాయిలో పెరగకపోవడంతో వాటిని అందిపుచ్చుకోవడంలో మనం విఫలమవుతున్నామని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కాలానుగుణంగా ఇంజినీరింగ్ కళాశాలలు వచ్చినందునే పెద్ద సంఖ్యలో సాఫ్ట్ వేర్ రంగంలో మన యువత రాణిస్తున్నారని సీఎం తెలిపారు. అయినప్పటికీ మన రాష్ట్రం నుంచి ఏటా బయటకు వస్తున్న లక్షలాది మంది ఇంజినీరింగ్ విద్యార్థుల్లో పది శాతం మందికి కూడా ఉద్యోగాలు దక్కడం లేదన్నారు. తగినంత నైపుణ్యం లేకపోవడమే అందుకు కారణమన్నారు. ఆ రంగంలో నైపుణ్యాలు పెంచడంతో పాటు ఇంకా పలు రంగాల్లో అవకాశాలు విస్తృతమైనందున ఆ అవకాశాలు అందిపుచ్చుకునేలా విద్యా రంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు.

విద్యా రంగానికి భారీఎత్తున నిధులు కేటాయిస్తున్నా ఏటికేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పడుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రైవేటు పాఠశాలలు నర్సరీ, ఎల్కేజీ, యూకేజీతో ప్రారంభిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ప్రారంభమవుతున్నాయన్నారు. నర్సరీకి ప్రైవేటు పాఠశాలలో చేరిన వారు తిరిగి ప్రభుత్వ పాఠశాలల వైపు చూడడం లేదన్నారు. విద్యార్థుల రాకపోకలు, తగిన శ్రద్ధ చూపుతారనే కారణంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారని సీఎం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ఆ రకమైన ధీమా కల్పించగలిగితే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పుతారని.. తెలంగాణ విద్యా విధానం రూపకల్పనలో ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సీఎం సూచించారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్లు ఉపాధ్యాయులు ఉండాలనే ఉద్దేశంతో తాము అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పెట్టేలా వారికి ప్రమోషన్లు, బదిలీలు చేశామన్నారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం చేపట్టామని సీఎం తెలిపారు. ఉస్మానియా, కాకతీయ విశ్వ విద్యాలయాలు గతంలో సైద్ధాంతిక భావజాలలకు నిలయంగా నిలిచి ప్రజా సమస్యలపై ఆందోళనలు, ఉద్యమాలు చేపట్టేవని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. పాఠశాల స్థాయి నుంచి విశ్వ విద్యాలయాల స్థాయి వరకు విద్యా ప్రమాణాలు పడిపోవడం.. నైపుణ్యాల లేమితో ఉద్యోగాలు లభించకపోవడంతో విద్యార్థులు డ్రగ్స్ బారినపడి జీవితాలను కోల్పోతున్నారని సీఎం అన్నారు. మన చదువులు భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడల మేళవింపుతో ఉండాలని సీఎం అన్నారు. దేశంలో ఐటీఐలు ప్రారంభించినప్పుడు ఉన్న డీజిల్ ఇంజిన్ మెకానిక్, ఫిట్టర్ వంటి సంప్రదాయ కోర్సులే నేటికీ ఐటీఐల్లో ఉన్నాయని సీఎం తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక ఆధునిక పారిశ్రామిక అవసరాలకు అవసరమైన నైపుణ్యాలు అందించే కోర్సులను అందించేందుకు ఐటీఐల్లో కోర్సులను మార్చామని, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు విద్యా రంగంపై తాము చేసిన కృషితోనే తాము సంతృప్తి చెందడం లేదని.. ప్రాథమిక దశ నుంచి యూనివర్సిటీల వరకు సమూల ప్రక్షాళన చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. రానున్న 25 ఏళ్ల వరకు విద్యా వ్యవస్థకు దిశానిర్దేశం చేసేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని సీఎం అన్నారు. డిసెంబరు 9వ తేదీన ఆవిష్కరించనున్న తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047లో తెలంగాణ విద్యా విధానానికి చోటు కల్పిస్తామని సీఎం వెల్లడించారు. ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక, నైపుణ్య విద్యలుగా విభజించుకొని ఇందులో ఉన్న విద్యావేత్తలు తమ అభిరుచులకు అనుగుణంగా సబ్ కమిటీలుగా ఏర్పడి అత్యుత్తమ డాక్యుమెంట్ రూపొందించాలని సీఎం కోరారు. తెలంగాణ విద్యా విధానం ఛైర్మన్ కేశవరావు మాట్లాడుతూ విద్యా కమిషన్, ఇతర భాగస్వాములతో తాము విస్తృత సంప్రదింపులు చేశామన్నారు. గణాంకాల కన్నా నాణ్యత ప్రధానమని, విద్యార్థి కేంద్రంగా బోధన ఉండాలనేది తమ అభిప్రాయమన్నారు...ఏఐ వంటివి ఎన్ని వచ్చినా అవి గురువుకు ప్రత్యామ్నాయం కావన్నారు.

విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐ.వి.సుబ్బారావు దేశ యువతలో మూడో వంతు %చీజుజు% గా ఉన్నారని...దాని అర్థం నాట్ ఇన్ ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ అని ఓ సర్వే తేల్చిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల పెంపునకు చేసిన కృషి అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తన సేవలను విద్యా రంగానికి వినియోగించుకోవాలని... విద్యా వలంటీర్ గా వినియోగించుకోవాలని కోరారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి తాము స్టార్టప్లను ప్రోత్సహిస్తున్నామని... ఒక్క ఏడాదిలో 180 పేటెంట్లు పొందామని సీఎం తెలిపారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ విద్యా విధానం కొలువుల సాధనకే కాకుండా అత్యుత్తమ మానవునిగా తీర్చిదిద్దేదిగా ఉండాలని అభిప్రాయపడ్డారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం సర్, ఏ.వి.ఎన్.రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, విద్యావేత్తలు మోహన్ గురుస్వామి, ప్రొఫెసర్ సుబ్బారావు, సీఐఐ శేఖర్ రెడ్డి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, అక్షరవనం మాధవరెడ్డి, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, ప్రొఫెసర్ గంగాధర్, విశ్రాంత ఐఏఎస్లు మిని మాథ్యూ శ్రీమతి రంజీవ్ ఆచార్య, ప్రొఫెసర్ శాంతా సిన్హా తదితరులు మాట్లాడారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, అధికారులు జయేశ్ రంజన్, శ్రీదేవసేన, కృష్ణ ఆదిత్య, నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

### శిథిలావస్థలో ఉన్న నార్లాపూర్

# ప్రభుత్వ పాఠశాలకు నూతన నిర్మాణం మోక్షం ఎన్నడు ?



**పాఠశాలలో ప్రమాదం జరుగుతే తప్ప పాఠశాలకు మరమ్మతులు చెయ్యరా? విద్యార్థుల తల్లిదండ్రులు నూతన పాఠశాల భవనం నిర్మాణం చేసి ఉపాధ్యాయుల ,విద్యార్థుల ప్రాణాలను కాపాడండి**

కొల్లాపూర్ సెప్టెంబర్ 17 : (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా,కొల్లాపూర్ మండల పరిధిలోని నార్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్య గత 80 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ పాఠశాల ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నప్పటికీ వర్షాలు వస్తే ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు చదువు కోవడానికి వెళ్లాలంటే ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ భయాందోళనకు గురవుతున్నామని పాఠశాల విద్యార్థులు, బుధవారం తమ తల్లిదండ్రుల తో కలిసి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అశోక్ ను కలిసి పాఠశాల గురించి తెలిపారు, ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, విద్యార్థులు అనేక ఆందోళనతో వారి యొక్క ఘోష వెల్లబుచ్చుకుంటున్నారు అని ,ప్రజా ప్రతినిధులు మారిన ఈ పాఠశాలను ఏ ఒక్కరు పట్టించుకోవడంలేదని విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు కూడా ఆవేదన వ్యక్తం చేశారు అని,వర్షం వస్తేపాఠశాల పై కప్పు నుంచి ఏ ఇటుక పెల్లా ఎపుడు రాలుతుందో ఏ మట్టి రాలుతుందో అని బిక్కుబిక్కు మంటూ ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలను చెపుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. నార్లాపూర్ స్కూల్ ప్రైమరీ స్కూల్ మంజూరు అయినప్పటికీ విద్యార్థుల స్ట్రెంత్ 105 మంది వున్న పాఠశాల లో విద్య బోధన చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఈ విధంగా ఉంటే విద్యను ఎలా కొనసాగిస్తామని ఆవేదన చెందుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రాథమిక పాఠశాలలో ఓ భారీ మర్రిచెట్టు వేర్లు గోడల నుంచి చీల్చుకు వెళ్లి గోడలు పర్రెలు పర్రెలుగా వచ్చి ఎప్పుడు ఏమవుతుందోనని విద్య విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు అని, ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ పాఠశాలను పట్టించుకోవాలని, విద్యార్థుల ఉ పాధ్యాయుల ఆవేదనను అర్థం చేసుకొని త్వరలోనే నూతన స్కూల్ భవనానికి ముందు అడుగులు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని అధికారులను ప్రజాప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ విద్యార్థుల తల్లి దండ్రులు, నాయకులు, నారాముని సలాకర్ నరసింహ నిరంజన్ పెంటమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఉద్యోగ విరమణ కార్మికులకు ఘనసన్మానం

గోదావరిఖనిరూరల్, సెప్టెంబర్, 17(విజన్ఆంధ్ర)ముస్త్యాల గ్రామపంచాయతీలోని సోలార్ ఎక్స్ ప్లాజు కంపెనీలో కార్మికులు 30 సంవత్సరాలుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు కార్మికులు కల్లెపెల్లి అంజయ్య,మెరుగు రవి,డేగ మల్లయ్య,మద్దెల ఓదెల్ కార్మికులను బుధవారం సోలార్ కంపెనీ యజమాన్యం కంపెనీలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో మేనేజర్ వారిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి... కూలింగ్ వాటర్ క్యాన్లు,చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ ఉమేష్ పార్క్ మాట్లాడారు. కంపెనీలో పనిచేసేన కార్మికుల సేవలు ఎంతో అభినందనీయమని కంపెనీ యజమాన్యం కూడా వారి పట్ల గౌరవంగా ఉండడం వారికి ఏ ఇబ్బంది వచ్చినా యజమాన్యం కుటుంబ ఫ్యామిలీగా ఉండడం అభినందనీయమని విరమణ అనంతరం కార్మికులు కుటుంబంతో సంతోషమైన జీవితంలో గడపాలని పేర్కొంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. మేనేజర్ ఉమేష్ పార్క్. కాంట్రాక్టర్ రఘురాం,అకౌంటెంట్ కిరణ్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే రాష్ట్రంలో యూరియా కొరత...

### రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

### మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్...

నేరేడుచర్ల సెప్టెంబర్ 17 విజన్ ఆంధ్ర రైతులకు యూరియా అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు దాటిన ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో యూరియా కొరత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో 70 శాతం రైతులు వ్యవసాయం చేస్తున్నారని, ఎన్నడూ లేని విధంగా తీవ్రమైన యూరియా కొరతతో,తెల్లవారు జాము నుండి క్యూ లైన్ లో నిలబడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. యూరియా అందక రైతులు పంట నష్టపోతే కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఇబ్బందులు లేకుండా ముందుగానే యూరియా నిల్వలు చేశాడని గుర్తు చేశారు. రైతులకు సకాలంలో యూరియా అందించకపోతే బిఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమాలు పోరాటాలు చేస్తామన్నారు. ఇప్పటికైనా మంత్రులు అధికారులు స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలన్నారు. దేశంలో మావోయిస్టులు ఆయుధాలు వదిలి చర్చలకు వస్తామని పిలుపునిచ్చారన్నారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నక్సలైట్లతో చర్చలు జరిపి,కక్షపూరిత ధోరణి లేకుండా వారి ప్రాణాలు కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అరిబండి సురేష్ బాబు,దొండపాటి అప్పిరెడ్డి, చెన్నబోయిన సైదులు,చందమల్ల జయ బాబు,నాదెండ్ల శ్రీధర్, ఎల్లబోయిన లింగయ్య,రాపోల్ నవీన్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల స్వేచ్ఛా గాథకు నివాళి..

### - చేవెళ్ల బిజెపి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం



చేవెళ్ల,సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా చేవెళ్లలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఘనంగా వేడుకలు జరుపుకుంది. సెప్టెంబర్ 17ను 'పెత్తందార్ల తెలంగాణ%ొ% ప్రజల తెలంగాణగా పురుడు పోసుకున్న దినం'గా పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అభివర్ణించారు. ఈ వేడుక సందర్భంగా అత్తెల్లి అనంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% నిజాం నిరంకుశ పాలనలో, రజాకారుల ఆకృత్యాలకు విసిగి పోయిన ప్రజల తిరుగుబాటుకు బాసటగా నిలిచి వారికి విముక్తి కల్పించేందుకు వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో చేపట్టి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, మొర నర్సింహ రెడ్డి, కుంచం శ్రీనివాస్, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, న్యాయవాది గౌండ్ల కృష్ణ గౌడ్ శర్వలింగం, మాణిక్య రెడ్డి, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, పత్తి సత్యనారాయణ యాదవ్, మల్గారి మధుకర్ రెడ్డి, ఇంద్రసేనరెడ్డి, జై శంకర్, అశోక్, అభిలాష్ బాబు, పేదోళ్ల కృష్ణ, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, చేగురి ప్రవీణ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నర్సింలు, రుషికేష్, వెంకటేష్ పాగ, కృష్ణ, పీసరి మహేందర్, ఉమాశంకర్ రెడ్డి, సంజీవ రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వడ్డే గని, చాకలి శ్రీనివాస్, మోహన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, మిట్టు, జై సింహారెడ్డి, నవీన్, రాకేష్, కరుణాకర్, హర్షిత్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ జన్మదినం జాతీయ నిరుద్యోగ దినం - యూత్ కాంగ్రెస్



బాన్సువాడ సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర). మోడీ జన్మదిన జాతీయ నిరుద్యోగ దినమని బుధవారం కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా నేడు జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా జాతీయ నిరుద్యోగ దినం గా పేర్కొంటూ నేడు టీ అమ్ముతూ. బైక్ మెకానిక్ షాప్ లో రిపేర్ చేస్తూ వినూత్న కార్యక్రమం నిర్వహించబడింది. బాన్సువాడ పట్టణ కేంద్రంలో కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ. మోదీ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని దొంగ హామీలిచ్చి గద్దనక్కి ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు అనేకం ఉన్నపటికీ నోటిఫికేషన్ వెయ్యకుండా నిరుద్యోగుల పొట్ట కొట్టుకుంటు పబ్బం గడుపుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు, మరోరకంగా ఓటు చోరీతో గద్దెనికి ప్రజలను మోసం చేసి గద్దె నేకడం జరిగింది అని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు ఆదుకోవాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి,సలీం, శ్రీనివాస్ జాదవ్, అందే రమేష్, మెహరాజ్, మౌస్, గౌస్ పాల్గొన్నారు.



## మండల రజకుల సంఘాలు ఏర్పాటు

మంగపేట సెప్టెంబర్ 17 (విజన్ ఆంధ్ర) : మండలంలో సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాం రజాకార్లను ఎదిరించి పోరాడి తరిమి కొట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ (చిట్యాల)ను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోని రజకుల మండల కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రజక సంఘం మండల అధ్యక్షులు గా నూతలకంటి రాజు ప్రధాన కార్యదర్శి లుగా లొంక రాజు రాచకొండ గణేష్ గౌరవ సలహాదారులుగా గట్టికొప్పుల ఉపేందర్ నూతనకంటి ముకుందాం చలమయ్య సమ్మయ్య వెంకటేశ్వర్లు సారయ్య రమేష్ చల్లగురుగుల తిరుపతి రజక సంఘం మహిళా మండల అధ్యక్షురాలుగా పున్నెం నాగలక్ష్మి ప్రధాన కార్యదర్శి గా కొండపర్తి రమ బుధవారం రజకుల మండల కులసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కులసభ్యులు చింతలపల్లి సాంబయ్య కుదురుపాక జనార్దన్ ముకుందాం రాచకొండ సోమయ్య ముజంపల్లి సంపత్ భాస్కర్ బొడ్డు నర్సయ్య వేల్పుల రమేష్ గౌరయ్య కోప్పేర్ల సత్యం రాధికా వేల్పుల శ్రీను పాల్గొన్నారు.